www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -135 గురువారం 14 ఆగస్టు 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## కుక్కల తరలింపు తీర్పు సమీక్షిస్తా

### అభ్యంతరాల నేపథ్యంలో

### సుప్రీం చీఫ్ జస్టిస్ వెల్లడి



న్యూఢిల్లీ,**ఆగస్టు13ప్రజావినికిడి:**కుక్కల తరలింపు అంశపై సుప్రీం చీఫ్ జస్టిస్ సానుకూలంగా స్పందించారు. దీనిని సమీక్షిస్తానని వెల్లడించారు. ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తొలగించాలంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సుప్రీం తీర్పుపై జంతు హక్కుల సంస్థలు ఆక్షేపణ తెలిపాయి. ఈ నేపథ్యంలో తీర్పు ఉత్తర్వులను తాను పరిశీలిస్తానని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.మిగతాది 2లో...

## సావర్కర్, గాడ్సే వారసులతో ప్రాణహాని

### రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

### -రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ,**ఆగస్టు13ప్రజావినికిడి:**:వీరసావర్కర్ ను ఉద్దేశిస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే.. సావర్కర్, గాడ్సే భావజాలాన్ని అనుసరిస్తున్న వారి నుంచి తనకు ముప్పు పొంచి ఉండొచ్చని రాహుల్ పుణె కోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో తనకు అవసరమైన భద్రత అందించడం కేంద్రం బాధ్యత అని పేర్కొన్నారు. 2023లో లండన్ పర్యటన సమయంలో సావర్కర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారుమిగతాది 2లో...

## భూధార్ కేటాయింపులపై దృష్టి సారించాలి

- మ్యుటేషన్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి
- సౌకర్యవంతంగా ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం
- రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి



# గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు

## ● సుప్రీంకోర్టు సంచలన తీర్పు

### ●కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా

న్యూఢిల్లీ**ఆగస్టు13ప్రజావినికిడి:** సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో నియమితులైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్‌లు తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నియామకం అయిన విషయం తెలిసిందే.మిగతాది 2లో...



## కాళేశ్వరం జలాశయాలు నింపండి

### వెంటనే మోటర్లు ఆన్ చేసి పంపింగ్ చేయాలి

### మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు లేఖ



సిద్దిపేట,**ఆగస్టు13ప్రజావినికిడి:**
నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద ఉన్న జలాశయాలు నింపాలని అందులో విజ్ఞప్తి చేశారు. మధ్య మానేరు, అన్నపూర్ణ, రంగనాయక్‌సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, బస్వాపూర్ జలాశయాలను నింపాలని కోరారు.మిగతాది 2లో...

# ముంచెత్తిన వాన

## నీట మునిగిన పంటలు - కోతకు గురైన రోడ్లు, కల్వర్టులు

- వరి మడుల్లో ఇసుక మేటలు
- జలమయమైన రైల్వే అండర్ బ్రిడ్జిలు
- ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షం
- గిరిజన ప్రాంతాల్లో స్తంభించిన రవాణా
- మరోసారి ఖమ్మం నగరం జలమయం
- వరదలో యువకుడిని కాపాడిన హైడ్రా
- వరంగల్‌లో ముంపు ప్రాంతాలను
- పరిశీలించిన ఎమ్మెల్యేలు, అధికారులు



హైదరాబాద్,**ఆగస్టు13ప్రజావినికిడి:**
రాష్ట్రంలో వర్షాలు దంచికొట్టాయి. ప్రభుత్వం ముందస్తుగా తీసుకున్న చర్యల వల్ల ఎక్కడా ప్రాణనష్టం జరగలేదు. వర్షాల ప్రభావంపై స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి అధికారయంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన విషయం తెలిసిందే. ఆదిలాబాద్‌లో భారీ వర్షాలు కురిశాయి. రామగుండంలో బుధవారం అత్యధికంగా 76.8 మి.మీ., వర్షపాతం నమోదైంది. నల్గొండలో 28.2 మి.మీ., ఆదిలాబాద్‌లో 27.8 మి.మీ., వర్షపాతం నమోదైంది.మిగతాది 2లో...

## తెలంగాణ పట్ల కేంద్రంవివక్ష

### అధునాతన ప్యాకేజీ కంపెనీకి దక్కని అనుమతి

### కేంద్రం తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం



హైదరాబాద్,**ప్రజావినికిడి,**తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను మాత్రం పక్కన పెడుతోందన్నారు. ప్రపంచస్థాయిమిగతాది 2లో...

## రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

### ఎక్కడికైనా వెళ్లి ప్రజలను అడుగుదామా

### డిప్యూటి సిఎం భట్టికి కెటిఆర్ సవాల్

హైదరాబాద్,**ఆగస్టు13ప్రజావినికిడి:**
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు గుప్పించారు. అందులోభాగంగా డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్కకు ఆరుగ గ్యారెంటీల వాగ్దానం గుర్తుందా ? అని ప్రశ్నించారు. 100 రోజులు కాదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు మిగతాది 2లో...



## చైనా, అమెరికా పర్యటనలకు మోదీ

న్యూఢిల్లీ,**ఆగస్టు13ప్రజావినికిడి:**
రష్యా నుంచి చమురు కొనుగోలు చేయొద్దని ఆంక్షలు..ఆ వెంటనే అదనపు సుంకాలలతో భారత్ దోస్తీకి అమెరికా మంగళం పాడింది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తంగా మారాయి. ట్రంప్ విధించిన సుంకాలను ఇండియా తీవ్రంగా విమర్శించింది. అమెరికా నిర్ణయం అన్యాయమైనది, అసమంజసమైనదని పేర్కొంది. మరోవైపు, రైతుల విషయంలో రాజీ పడేది లేదని, అందుకు వ్యక్తిగతంగా తాను మూల్యం చెల్లించడానికైనా సిద్ధమన్న ప్రధాని మోదీ పరోక్షంగా అమెరికా పన్నులకు లెక్క చేయబోమని స్పష్టం చేశారు. దీనికి రష్యా, చైనాలు తమ మద్దతు తెలిపాయి. అయితే భారత్ టారీ ల గురించి చర్చలకు రెడీగా ఉన్నా..ట్రంప్ మాత్రం అవకాశం లేదని తేల్చి చెప్పేశారు. ఇరు దేశాల మధ్య ప్రతిష్టంభన నెలకొన్న తరుణంలో మోదీ అమెరికా, చైనా పర్యటనలు ఆసక్తికరంగా మారాయి. భారత ప్రధాని మోదీ అమెరికా పర్యటించేందుకు సిద్ధమయ్యారని తెలుస్తోంది. వచ్చే నెలలో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలకు ఆయన హాజరుకానున్నారని అధికార వర్గాలు తెలిపాయి.మిగతాది 2లో...



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ముంచెత్తిన వాన

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం భారీగా కురిసిన వర్షాలనేపథ్యంలో వరంగల్ నగరంలో ముంపు నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఈ నెల 16 వరకు భారీ వర్ష సూచనలు ఉండటంతో బల్దియా అధికారులు సిబ్బంది అందుబాటులో ఉన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారు. ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు, అధికారులు పరిశీలించారు. వరంగల్ నగర పరిధి చింతల్ మైసమ్మ గుడి వద్ద డ్రైన్ వాటర్ పనులను బల్దియా కమిషనర్ చాహత్ బాజ్‌పారుతో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి పరిశీలించారు. సురక్షిత ప్రాంతాలకు తరలించిన వారికి మంచి నీరు, ఆహారం అందజేస్తున్నారు. 30కి పైగా కాలనీల్లో సుమారు వెయ్యి కుటుంబాలు ముంపు తీవ్రతను ఎదుర్కొన్నాయి. జయశంకర్ -భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆస్పత్రిలోని పలు వార్డుల్లోకి వరదనీరు చేరి రోగులు ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకొని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరిశీలించారు. వైద్యరోగ్య శాఖ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్లే వర్షపు నీరు చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గణపురం మండలం ధర్మరావుపేట, గణపురం, వెళ్తుర్లపల్లి, అప్పయ్యపల్లి గ్రామాల మధ్య ఉన్న మోరంచ వాగు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో పంట పొలాలు మొత్తం నీట మునిగాయి. రైతులు నాలుగు రోజుల క్రితం వేసిన వరి నాట్లు నీట మునిగిందని లబోదిబోమంటున్నారు.



### వాగులు పొంగిపొర్లుతుండటంతో ఇక్కట్లు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాలతో పలు ప్రాంతాలు అతలాకుతలం అయ్యాయి. కుమురం భీం-ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలంలోని ఏకైక జలాశయం పాల్వాయి పురుషోత్తం రావు పూర్తిగా నీటితో నిండిపోయి ఎర్రవాగు, నల్లవాగు, మత్తడిలు పొంగి పొర్లుతున్నాయి. దిగువ ప్రాంతంలో ఎర్రవాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో గిరవెల్లి, గెర్రే, కొంచవెల్లి, పీకాలగుండం గ్రామాల్లో పంటలు పూర్తిగా నీట మునిగిపోయాయి. బెల్లంపల్లి నియోజకవర్గంలో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వరద నీటి ఉధృతికి కల్వర్టులు, రోడ్లు కోతకు గురయ్యాయి. కాసిపేట నుంచి గోపాల్‌నగర్ వెళ్లే రహదారిపై వంతెన వరద తాకిడికి ధ్వంసమైంది. భారీ వర్షాలకు మండలంలో 89 ఎకరాల్లో వరి, 15 ఎకరాల్లో పత్తి పంటకు నష్టం వాటిల్లినట్టు వ్యవసాయ అధికారి సుష్మ తెలిపారు.

### లోతట్టు ప్రాంతాలు జలమయం

ఖమ్మం నగరం మరోసారి జలమయమయింది. డ్రయినేజీలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఖమ్మం పాత బస్టాండ్ సెంటర్ నుంచి బాబూరావు పెట్రోల్ బంకు వరకు చెరువును తలపించే విధంగా నీరు నిలిచింది. డ్రయినేజీ నీరు రోడ్డు మీద ప్రహిస్తుండటంతో వాహనదారులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. ఆకేరు, మున్నేరు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎగువ ఉన్న మహబూబాబాద్, భద్రాద్రి, వరంగల్ జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా వరద నీరు వచ్చి మున్నేరులో చేరుతుండటంతో వరద పోటెత్తింది. నల్లగొండ జిల్లా ఆడవిదేవులపల్లి రహదారిపై లావుడితండ-రామన్నపేట ల మధ్య ఉన్న లోలెవెల్ వంతెన పై భారీగా వరద ఉధృతి కొనసాగింది. దాంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. కొండమల్లేపల్లి మండంలో కురిసిన భారీ వర్షాలకు గౌరుకుంటా తండా గ్రామం వరద నీటిలో చిక్కుకుంది.

### గ్రేటర్‌లో పలు ప్రాంతాల్లో వర్షం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న అధికారులు

గ్రేటర్ హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో కుండపోత వానలతో నగరంలోని పలు ప్రాంతాలల్లో రోడ్లు జలమయమై, ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. జీహెచ్ఎంసీ, హైడ్రా, పోలీస్, వాటర్‌బోర్డు అధికారులు అప్రమత్తమయ్యారు. హైటెక్ సిటీలోని ఐకియా కూడలి వద్ద భారీగా వాహనాలు నిలిచిపోయాయి. మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న వానలతో నగరవాసులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులు చర్యలు చేపట్టారు. వర్షాల నేపథ్యంలో ఐటీ ఉద్యోగులు, ఇతర సిబ్బంది చాలా వరకు బుధవారం ఇంటి నుంచే పనిచేశారు.

### గర్భిణీని వాగు దాటించిన గ్రామస్తులు

మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం నర్సాపూర్ వాగు ఉధృతంగా ప్రవహించడంతో మారుమూల గ్రామాలకు రవాణా స్తంభించింది. దొడ్డిగూడెంకు చెందిన గర్భిణి యమునకు పురిటి నొప్పులు రావడంతో 108కు సమాచారం అందజేశారు. కానీ వాగు బ్రిడ్జి పైనుంచి వరద నీరు పోటెత్తడంతో అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దాంతో ఆమెను వాగు దాటించేందుకు కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న తాండూర్, మాదారం ఎస్ఐలు కిరణ్‌కుమార్, సౌజన్య.. పోలీసు సిబ్బందిని, ఈతగాళ్లు, గ్రామస్తుల సహకారంతో తాళ్ల సాయంతో గర్భిణిని వాగు దాటించి అంబులెన్స్‌లో ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# సావర్కర్, గాడ్సే వారసులతో ప్రాణహాని

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో సావర్కర్ మునిమనవడు సాత్యకి సావర్కర్ ఆయనపై పరువునష్టం దావా దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు- పోలీసులు గతంలో తేల్చారు. దీనిపై పుణెలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ ఇంకా ప్రారంభం కావాల్సి ఉంది. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ తరఫు న్యాయవాది కోర్టుకు తాజాగా ఓ వినతిపత్రం సమర్పించారు. తనకు నాథూరాం గాడ్సే, సావర్కర్ కుటుంబాలతో సంబంధం ఉందని సాత్యకి గతంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయన గత చరిత్రను దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుత రాజకీయ వాతావరణాన్ని పరిగణనలోకి తీసుకుంటే.. సావర్కర్, గాడ్సే భావజాలానికి మద్దతు ఇచ్చే వ్యక్తుల నుంచి రాహుల్ గాంధీకి ముప్పు పొంచి ఉండే అవకాశాలను కొట్టిపారేయలేం. ఇటు-వంటి పరిస్థితుల్లో ఆయనకు రక్షణ కల్పించడం రాజ్యాంగబద్ధమైన బాధ్యతని అందులో పేర్కొన్నారు. విచారణను ఆలస్యం చేయాలనే ఉద్దేశంతోనే రాహుల్ గాంధీ ఈ అప్లికేషన్‌ను దాఖలు చేశారని సాత్యకి సావర్కర్ ఆరోపించారు. అందులో పేర్కొన్న వాస్తవాలకు, ప్రస్తుత కేసుతో ఎటు-వంటి సంబంధం లేదని మీడియాతో అన్నారు. ఇదిలా ఉండగా.. ఈ కేసులో రాహుల్ గాంధీకి కోర్టు ఇప్పటికే బెయిల్ మంజూరు చేసింది.

# కుక్కల తరలింపు తీర్పు సమీక్షిస్తా

(మొదటి పేజీ తరువాయి)

వీధి కుక్కల దాడుల వల్ల దిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. దిల్లీ (ఉ|తె)లో ఎక్కడా వీధి కుక్కలు ఉండటానికి వీల్లేదని స్పష్టంచేసింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని స్పష్టం చేసింది. కేంద్ర మాజీమంత్రి, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ అభ్యంతరం తెలిపారు. తీర్పు ఆచరణ సాధ్యం కాదన్నారు. దిల్లీలో 3 లక్షల వీధికుక్కలు ఉన్నాయి. వీటికోసం 3 వేల షెల్టర్లు కావాలి. వీటి ఏర్పాటుకు రూ.15 వేల కోట్లు ఖర్చు చేసే పరిస్థితిలో దిల్లీ ప్రభుత్వం ఉందా? అని ప్రశ్నించారు. ఈ తీర్పు దశాబ్దాలుగా మనం అనుసరిస్తూ వచ్చిన మానవీయ, సైన్స్ ఆధారిత విధానాల నుంచి వెనకడుగు వేసినట్లుగా ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. వీధి కుక్కలన్నింటినీ గంపగుత్తగా తొలగించాలన్న నిర్ణయం క్రూరమైనదని అన్నారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకాగాంధీ, ప్రముఖ సినీనటులు జాన్ అబ్రహాం, జాన్వీ కపూర్, వరుణ్ ధావన్, సిద్ధార్థ్ ఆనంద్, అడివి శేష్ తదితరులు వీధి కుక్కల సంరక్షణపై స్పందించారు. దీంతో చీఫ్ జస్టిస్ గవాయ్ పెద్ద మనసుతో ముందుకు వచ్చారు. తీర్పును సమీక్షిస్తానని ప్రకటించారు.

# తెలంగాణ పట్ల కేంద్రంవివక్ష

(మొదటి పేజీ తరువాయి)

అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, ఇందుకోసం మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని కేటాయించడంతో పాటు-, రాయితీలు ఇచ్చేందుకు ఆమోదిస్తూ అన్ని అనుమతులను రికార్డు స్థాయిలో పూర్తి చేశామన్నారు. అయినా కానీ, కేంద్ర క్యాబినెట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఏపీలో మాత్రం ఇలాంటి ప్రాజెక్టుకే కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అయితే అక్కడ ఇప్పటివరకు ఎలాంటి భూకేటాయింపులు జరగలేదని, ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనా వారికి అనుమతులు ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించారు. కేంద్రం ఇలాంటి చర్యల వల్ల అంతర్జాతీయ పెట్టు-బడిదారులకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి రాజకీయ నిర్ణయాలు తెలంగాణ అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని, కేంద్ర వ్యవహారశైలిని రాష్ట్ర ప్రభుత్వం తూర్పారబడుతుందన్నారు.

# భూధార్ కేటాయింపులపై దృష్టి సారించాలి

## ● రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్**ఆగస్టు13ప్రజావినికిడి:**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భూములకు భూధార్ నెంబర్ల కేటాయింపునకు అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై సీఎం సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో అధికారులు స్వీకరించిన వారసత్వ, ఇతర మ్యుటేషన్లకు సంబంధించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. లైసెన్డ్ సర్వేయర్లు సర్వే చేసిన తర్వాత కూడా రెగ్యులర్ సర్వేయర్లు వాటిని స్క్రూట్నీ చేసేలా చూడాలని ఆదేశించారు. కోర్ అర్బన్ ఏరియాల్లో నూతనంగా నిర్మించనున్న 10 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నమూనాలను సీఎం పరిశీలించారు. ప్రతి కార్యాలయంలో పార్కింగ్, క్యాంటీన్, ఇతర మౌలిక వసతులు ఉండాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తయిందనే విషయాన్ని అధికారులు ఈ సందర్భంగా సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈనెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ఆయన వారికి సూచించారు. హైదరాబాద్ నగరంలోని హౌసింగ్ బోర్డుతో జాయింట్ వెంచర్‌గా ఉన్న ప్రాజెక్టుల్లోని సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం ముఖ్య కార్యదర్శులు వి.శేషాద్రి, కె.ఎస్.శ్రీనివాసరాజు, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, సీసీఎల్ఏ కార్యదర్శి డీఎస్ లోకేశ్ కుమార్, రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ప్రత్యేక కార్యదర్శి రాజీవ్‌గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు

(మొదటి పేజీ తరువాయి)

అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమీర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రావణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహత ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రావణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తమిళసై తిరస్కరించారు. గవర్నర్ అభ్యర్థిత్వాలను తిరస్కరించడంతో శ్రావణ్, సత్యనారాయణ ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అనంతరం 2024 జనవరి 13న ప్రొఫెసర్ కోదండ రామ్, అలీఖాన్ పేర్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించారు. గవర్నర్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించారు. కోదండ రామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత మరోసారి రేవంత్ సర్కారు మళ్లీ అవే పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. గవర్నర్ నిర్ణయంపై ఆగస్టు 4న దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కార్యాలయం సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుపట్టింది. అయితే ఈ విషయంపై తాజాగా ఎమ్మెల్సీ ఆమీర్ అలీఖాన్ స్పందించారు. సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడుతానని పేర్కొన్నారు. లాయర్ కాల్ చేసి సుప్రీం కోర్టులో జరిగిన విషయాలు చెప్పారని వివరించారు. తాను మొన్నటి వరకు జర్నలిస్టును అని ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో ఇంకా ప్రభుత్వ పెద్దలు మాట్లాడలేదని అలీఖాన్ స్పష్టం చేశారు.

# అరచాకం నుంచి బయటపడుతున్న పులివెందుల

### ప్రజలు ఇప్పుడిప్పుడే స్వేచ్ఛగా ఓటేసే పరిస్థితి

### మీడియా చిట్‌చాట్‌లో సిఎం చంద్రబాబు

అమరావతి,**ఆగస్టు13ప్రజావినికిడి:**

పులివెందుల ప్రజలు ఇప్పుడిప్పుడే అరాచకం నుంచి బయట పడుతున్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటేసే స్థితి వచ్చిందన్నారు. 11 మంది పోటీ చేయడం, రెండు పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్జరగడం ఇందుకు నిదర్శనమని అన్నారు.

పార్టీ కేంద్ర పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం సీఎం చంద్రబాబు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా పలువురికి ఆర్థిక సాయం చేశారు. అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలపై అడిగిన ప్రశ్నలకు చంద్రబాబు సమాధానమిచ్చారు. వైయస్ హయాం నుంచి పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక జరగలేదు. ఈసారి అరాచకాలు జరగలేదనే అసహనంతో జగన్ ఉన్నారు. ఆయన వైఖరి ఏలాంటిదో ప్రజలకు తెలిసిందే. నామినేషన్ వేసేందుకే భయపడే పరిస్థితి నుంచి 11 మంది పోటీ- చేశారు. రెండు పోలింగ్ బూత్‌ల్లో ఎప్పుడైనా రీపోలింగ్ జరిగిందా?శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉన్నాయి కనుకే ప్రజలు ధైర్యంగా ఓటేశారని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలపై అప్రమత్తంగా ఉన్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. భారీ వర్షాల కారణంగా పలువురు మరణించడం బాధాకరమన్నారు. నష్ట నివారణకు ఎక్కడికక్కడ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లో సంబంధిత మంత్రులు సమన్వయం చేసుకుంటున్నారని పేర్కొన్నారు.

# చైనా, అమెరికా పర్యటనలకు మోదీ

(మొదటి పేజీ తరువాయి)

ఇదే సమయంలో అదనపు సుంకాలు, దాని వలన యూఎస్ , భారత్ ల మధ్య నెలకున్న వాణిజ్య ఉద్రిక్తత పరిష్కారానికి మోదీ..ట్రంప్ తో భేటీ అయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. అంతే కాదు ఐరాస సమావేశాలకు హాజరయ్యే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో కూడా భారత ప్రధాని సమావేశం అవుతారు. రీసెంట్ గా వీరిద్దరూ ఫోన్ లో సంభాషించుకున్నారు. అప్పుడే కలిసి డైరెక్ట్ గా మాట్లాడుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ లో న్యూయార్క్ లో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం జరగనుంది. దీనికి దాదాపు ప్రపంచదేశాల నేతలందరూ హాజరు అవుతారు.అయితే దీని కన్నా ముందు భారత ప్రధాని మోదీ చైనాలో పర్యటించనున్నారు. మోదీ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు చైనాలో పర్యటించనున్నారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు చైనాలోని తియాంజిన్ నగరంలో ఈ సదస్సు జరగనుంది. గల్వాన్ ఘర్షణల తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటించడం ఇదే మొదటిసారి. గతంలో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జెన్ పింగ్ రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో చివరిసారిగా కలుసుకున్నారు. ఇప్పుడు ఈ సమావేశంలో ఇరు దేశాల సరిహద్దు వివాదాలు, వాణిజ్యం, ఉగ్రవాద నిర్మూలన వంటి కీలక అంశాలపై చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. అయితే వీటన్నింటి కన్నా ముందు టారీఫ్ లపై ముఖ్యంగా ఇరు నేతలూ చర్చించనున్నారని చెబుతున్నారు. టారీఫ్ ల విషయంలో భారత్ కు చైనా సపోర్ట్ చేస్తోంది. భారత్ కన్నా ముందు ఈ అత్యధిక సుంకాలకు చైనా పెద్ద బాధిత దేశం. ఆ దేశంపై ఏకంగా 125 శాతం టారీఫ్ లతో విరుచుకుపడ్డారు ట్రంప్. వరుసగా రెండు సార్లు 90 రోజుల విరామం ప్రకటించినప్పటికీ ఎప్పటికైనా చైనా వీటికి బలవ్వాల్సిందే. అసలే అమెరికా ఆధిపత్యాన్ని సవాల్ చేస్తున్న చైనా వీటిని ఒప్పుకోవడానికి ఏంత మాత్రం సిద్ధంగా లేదు. దీనికి తోడు ఇప్పుడు భారత్, రష్యా వంటి దేశాలు కూడా యాడ్ అయ్యాయి. ఈ నేపథ్యంలో భారత ప్రధాని మోదీ వరుసగా చైనా, యూఎస్ పర్యటనలు టారీఫ్ ల విషయంలో పెద్ద ఎఫెక్ట్ నే చూపించనుందని అంటున్నారు విశ్లేషకులు. పక్కా ప్లాన్ ప్రకారమే మోదీ పావులు కదుపుతున్నారని చెబుతున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు చెక్ పెడతారని అంటున్నారు.

# రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

(మొదటి పేజీ తరువాయి)

2 సంవత్సరాలు అయినా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదంటూ మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేశామని తెలంగాణలోని ఏ గ్రామానికైనా వెళ్లి చెప్పగలరా? అంటూ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కను కేటీఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పిన మీ నాయకులను ప్రజలు వెంబడిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు- క్యాబినెట్ మంత్రులంతా తెలంగాణలో ఎక్కడికైనా వెళ్లి.. తమ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చామని చెప్పాలని ఆయన సూచించారు. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టక పోతే.. నేను రాజకీయాలను విడిచి పెడతానంటూ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్ సవాల్ విసిరారు.

# కాళేశ్వరం జలాశయాలు నింపండి

(మొదటి పేజీ తరువాయి)

రైతుల కోసం ఆరో ప్యాకేజీ వద్ద ఉన్న మోటార్లు ఆన్ చేయాలన్నారు. జలాశయాల్లో నీరు నింపకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. వెంటనే కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలని లేఖలో పేర్కొన్నారు. రిజర్వాయర్‌లలో నీటిని సకాలంలో నింపకపోవడం వల్ల రైతులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్లను వెంటనే నింపాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజ్-6 వద్ద మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని కోరారు. కేసీఆర్ హయాంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని గుర్తు చేశారు. ఉదయం నుంచి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేరని అగ్రికల్చర్ అధికారులపై సీరియస్ అయ్యారు. పదేళ్లలో లేని కొరత.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎరువుల కొరత మూమ్మాటికీ ఈ బీజేపీ , కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యమేనని విమర్శించారు. పదేళ్లలో కేసీఆర్ హయాంలో ఎరువుల ఇబ్బంది లేదని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపునకు నిదర్శనమని ఆక్షేపించారు హరీష్‌రావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

------

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం 14 ఆగస్టు 2025

# ముంపు ప్రాంతాలను రక్షించాలి..

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని బుధవారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సరూర్ నగర్ కట్ట మీద గతంలో నిర్మించిన నూతన టన్నెల్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, భవిష్యత్తు నందు వచ్చే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని సరూర్ నగర్ ప్రాంతంలో ముంపును తగ్గించేందుకు అనేక రకాల పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగింది అని అన్నారు.దానిలో భాగంగా ప్రియదర్శిని పార్క్ మసీదు వద్ద గతంలో మూడు గేట్లు పెట్టడం జరిగింది.దానికి అనుగుణంగా అక్కడే మరో మూడు గేట్లు పెట్టడం జరిగింది అని తెలిపారు.వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని నీటిమట్టాన్నీ నియంత్రణ కోసం మూడు గేట్లు పెట్టడం జరిగింది అని తెలిపారు.ఒకవేళ భారీ వర్షాలు పడి చెరువులో నీరు బయటకు వచ్చి కాలనీలు ముంచెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలుగా టన్నలింగ్ వ్యవస్థ ఎర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.ఈ టన్నలింగ్ ఎర్పాటు దాదాపు మూడు,నాలుగు నెలలు నత్తనడకన సాగడం జరిగింది అని తెలిపారు.అనుకున్న దానికంటే ఎక్కువ ఖర్చు అవుతుంది అని కాంట్రాక్టర్ తెలపడం జరిగింది.అయిన సరే వారికి అదనంగా డబ్బులు చెల్లించి పనులు చేయించడం జరిగింది అని తెలిపారు.ఎట్టకేలకు పనులు పూర్తి చేయడం జరిగింది అని తెలిపారు.దీని ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే చెరువు యొక్క నీటి మట్టాన్నీ నియంత్రణే మా లక్ష్యం అని తెలిపారు.ఇప్పటికే రెండు మార్గాల ద్వారా నీరు బయటకు విడుదల చేయడం జరిగేది.ఇప్పుడు నిర్మించిన మూడో టన్నల్ వల్ల చెరువులో ఉన్న నీరు త్వరగా బయటకు పోవడానికి వీలు ఉంటుంది అని తెలిపారు.తద్వారా నీరు ఓవర్ ఫ్లో కాకుండా క్రింద ఉన్న కాలనీలు అయిన కోదండరాం నగర్ కాలనీ,వివేకానంద నగర్,కమలనగర్ కాలనీలు ముంపు ప్రాంతం నుంచి రక్షించబడతాయి అని తెలిపారు.అలాగే రాబోయే రోజుల్లో న్యూ గడ్డిఅన్నారం కాలనీవాసుల వరదనీటి సమస్యలు కూడా పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,ఎల్బీనగర్ నియోజకవర్గ భారస పార్టీ యూత్ అధ్యక్షులు రవిముదిరాజ్,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త ఛాతిరి మధు సాగర్,విక్కీప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలి..

### రెవెన్యూ యంత్రాంగానికి ఆదేశాలు

### భారీ వర్షాలపై ఆయా కలెక్టర్లతో మాట్లాడిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**భారీ వర్షాల వలన జనజీవనానికి ఆటంకం లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు మరో నాలుగు రోజుల పాటు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలకు అనుగుణంగా భారీ వర్షాల వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.లోతట్టు ప్రాంతాలు,వరద ముంపు ప్రాంతాల్లో ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా విపత్తుల నిర్వహణా శాఖ ఆయా జిల్లాల్లో ఇరిగేషన్,విద్యుత్, పంచాయితీరాజ్, రహదారులు,పోలీస్ విభాగాలతో కలిసి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్‌లు నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితి గురించి ఆరా తీశారు. భారీ వర్షాలు కురుస్తున్న హనుమకొండ, వరంగల్,జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి తదితర జిల్లాలపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు.

ప్రజలతో నేరుగా సంబంధం ఉండే రెవెన్యూ విభాగం నిరంతరం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రజాజీవనానికి ముఖ్యంగా రాకపోకలకు ఆటంకం లేకుండా చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## హర్‌ఘర్‌తిరంగా కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని తన నివాసంలో ఎగరవేసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

### ప్రతి ఇంటి పైన జాతీయ జెండాను ఎగరవేద్దాం దేశ భక్తిని చాటుకుందా్దా



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**హర్‌ఘర్‌తిరంగా కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని షాద్ నగర్ పట్టణంలోని తన నివాసంలో ఎగరవేసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఈ సందర్భముగా మాట్లాడుతూ, మోదీ జీ నాయకత్వంలో ప్రారంభమైన హర్‌ఘర్‌తిరంగా ఉద్యమం,దేశ ఐక్యత సూత్రం మరియు దేశభక్తి భావనతో దేశాన్ని మరింత శక్తివంతం చేసే ప్రజా ఉద్యమంగా మారింది. ఈ కార్యక్రమం అనేకమంది స్వాతంత్ర్య సమరయోధులు తమ త్యాగం,దీక్ష, అంకితభావంతో స్వతంత్ర భారత స్వప్నాన్ని సాకారం చేయడానికి చేసిన కృషిని మనకు గుర్తు చేస్తుంది అని అన్నారు.

ప్రతి భారతీయుడు ఇంటి వద్ద జాతీయ పతాకాన్ని ఎగర వేసి, ఈ దేశభక్తి ఉత్సవంలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమములో బీజేఎం రాష్ట్ర కార్యదర్శి ప్యాట అశోక్ చెట్ల వెంకటేష్,పట్టణ అధ్యక్షుడు హరిభూషణ్ పటేల్,ప్రశాంత్ ముదిరాజ్,మల్చలం మురళి,బోయ కుర్మయ్య,గజ్జల ప్రవీణ్,రమేష్,సాయి, రాము,శివ శంకర్,లింగం,తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామంలో హర్ ఘర్ తిరంగా యాత్ర

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న అచ్చంపేట మండల అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి





**ప్రజావినికిడి,(అచ్చంపేట):** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు, ఆపరేషన్ సింధూర్ విజయానికి చిహ్నంగా,మన దేశ సైనికుల పరాక్రమంపై గర్వంతో,ప్రతీ ఒక్కరం మన ఇళ్ళపై జాతీయ పతాకాన్ని ఎగురవేద్దాం,మన దేశభక్తిని చాటుకుందాం.భారత్ మాతాకి జై జయహో భారత్ అంటూ హోరెత్తిన దేశభక్తి నినాదాలు..రెపరెపలాడిన మువ్వెన్నెల జెండాలు.ఆపరేషన్ సిందూర్ విజయోత్సవాన్ని పురస్కరించుకొని అచ్చంపేట మండలం లోని రంగాపూర్ గ్రామంలో జరిగిన తిరంగా ర్యాలీలకు,పిల్లలు,పెద్దలు, యువతీయువకులు.. రాజకీయ నాయకులు, కార్యకర్తలు.. మద్దతుగా తరలివచ్చారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రంగాపూర్ గ్రామంలో తిరంగాయాత్రలు జరిగాయి.ఈ కార్యక్రమంలో అచ్చంపేట సోషల్ మీడియా కన్వీనర్ గోవిందు అనిల్ కుమార్,గ్రామ ప్రభుత్వ ఉపాధ్యాయ బృందం,బూత్ కమిటీ అధ్యక్షులుసీతారాం, తిరుపతయ్య,రమేష్ నాయక్,మల్లేష్, టక్యనాయక్, లాలు నాయక్,దశరతం నాయక్,తది తరులు పాల్గొనడం జరిగింది.

# విద్యాశాఖ అధికారుల డిప్యూటేషన్లు గ్రామస్తుల ధర్నాలు..!

### అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాలని రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల ఎంఈఓ కార్యాలయం ముందు గ్రామస్తులు విద్యార్థుల ధర్నా.

### తమ పాఠశాల నుండి నిన్న డిప్యూటేషన్ పంపించిన ఉపాధ్యాయురాలిని తిరిగి రప్పించాలని డిమాండ్..!




**ప్రజావినికిడి,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని కొందుర్గు చౌదర్ గూడ మండలాల్లో డిప్యూటేషన్ల పర్వం కొనసాగుతూనే ఉంది. ఇదిఇలా ఉంటే కొందుర్గు మండలం చెరుకుపల్లి ప్రాథమిక పాఠశాలలో 46 మంది విద్యార్థులు ఉన్నారు ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తుండగా నిన్న ఓ ఉపాధ్యాయురాలు చెరుకుపల్లి పాఠశాల నుండి రంగారెడ్డి జిల్లా గండిపేట మండలంలోని పిరంచెరువు పాఠశాలకు డిప్యూటేషన్ పై వెళ్ళింది.ఈ సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు విద్యార్థులను తీసుకొని కొందుర్గ్ మండల విద్యాధికారి ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు 46 మంది పిల్లలు ఉన్న పాఠశాలలో ఒక్కరే ఇలా విధులు ఎలా నిర్వహిస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ డిప్యూటేషన్ పై వెళ్లిన ఉపాధ్యాయురాలిని తిరిగి పాఠశాలకు రప్పించాలని డిమాండ్ చేశారు జీతం తమ వద్ద పనిచేస్తున్నట్టు తీసుకొని గండిపేటలో ఎలా విధులు నిర్వహిస్తారని అసలు విద్యాశాఖ అధికారులు ఎలా డిప్యూటేషన్లు ఇస్తున్నారని మండిపడుతున్నారు అని గ్రామస్తులు అన్నారు.

## జాతీయ బీసీ సేన జిల్లేడు చౌదరిగుడా మండల మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో

# ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

### బీసీ సేన తరపున అన్న తమ్ముళ్లకు రాఖీ కట్టిన అక్క చెల్లెళ్ళు

### ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ






**ప్రజావినికిడి,(చౌదరి గూడ):** జాతీయ బీసీ సేన ఆధ్వర్యంలో బుధవారం రోజు జిల్లేడు చౌదరిగూడ మండలంలో రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని అన్న తమ్ముళ్ళకి రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిసి సేనకు సంబంధించిన నియోజకవర్గ,మండల, గ్రామాలకు సంబంధించిన అధ్యక్షురాల్లు,ఉపాధ్యక్షురాల్లు,కమిటీ సంఘాల మహిళలు పాల్గొని గ్రామ గ్రామాన బీసీ సేన జెండా ఎగురవేయడానికి,మహిళా కమిటీల ఏర్పాటుకు పూర్తిగా సహకారం అందిస్తున్న బీసీ సేన అన్నతమ్ముళ్లకు రాఖీలు కట్టగా,బీసీ సేన దిగ్విజయంలో అక్క చెల్లెళ్లకు రక్షగా ఉంటామని బీసీ సేన అన్నతమ్ముళ్లందరూ సంతోషం వ్యక్తం చేశారు.అన్న తమ్ముళ్లందరూ ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేస్తున్నందుకు బీసీ సేన మహిళా మణులు వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేకల వెంకటేష్,జువ్వ సుధాకర్,చంద్రశేఖర్,దయాకర చారి,బాల్రాజ్, అజయ్,శ్రీనివాస్,పూర్ర రాజు,కే.సంధ్య వెంకటేష్,సాగర్, బాలమని,జక్కుల జలజ,అనిత శేఖర్ గౌడ్, కే.భాగ్యలక్ష్మి,స్రవంతి మరియు గ్రామపెద్దలుతదితరులుపాల్గొన్నరు.

## సినియార్టీ ప్రకారం ప్రమోషన్స్ కల్పించాలి..



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ లో దాదాపు 50 టీం లీడర్ పోస్టులను ఖాళీలుగా చూపించిన రాష్ట్ర ప్రభుత్వం 18 సంవత్సరాలుగా ఆరోగ్యశ్రీలో ఆరోగ్య మిత్రాలుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు టీం లీడర్స్ గా ప్రమోషన్స్ కల్పించిన తర్వాతనే మిగతా ఖాళీలన్నింటినీ భర్తీ చేయాలి.అలా కాకుండా ఎలాంటి అనుభవం లేని కొత్త వారితో టీం లీడర్స్ పోస్టులను భర్తీ చేస్తే 2007 నుండి ఇదే ఉద్యోగం చేస్తున్న తమకు అన్యాయం జరుగుతుందని,ఇట్టి విషయంపై తమకు న్యాయం చేయాలని ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈఓ పి.ఉదయ్ కుమార్ (ఐఏఎస్)కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుమార్, ఉపాధ్యక్షులు సుమన్, హైదరాబాద్ అధ్యక్షులు రాజు, నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగరాజు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రాసాల శ్రీనివాస్,రాష్ట్ర కమిటీ సభ్యులు,వజ్ర, రవీందర్,జనగాం జిల్లా ఆరోగ్య మిత్ర తదితరులు పాల్గొన్నారు.

## గణేశ్ మండపాలన్నీ జియో ట్యాగ్



హైదారాబాద్,**ఆగస్టు 13 (జర్నలిస్టు జర్నీ న్యూస్)**గణేశ్ నవరాత్రుల సందర్భంగా సెక్టార్ ఎస్ఐలు తమ పరిధిలో ఏర్పాటు- చేసిన మండపాల పూర్తి వివరాలు సేకరించి జియో ట్యాగింగ్ చేయాలని నగర సీపీ సీవీ ఆనంద్సూచించారు. మండపాల ఏర్పాటు- నుంచి నిమజ్జనం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో ఆయన సన్నాహక సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఇన్‌స్పెక్టర్‌లు మండపాల నిర్వాహకులతో తరచూ సమావేశాలు నిర్వహించి వారికి కావాల్సిన ఏర్పాట్లు- చేయాలని సూచించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# చాయ్ వాలా..గెలుపు జీర్ణించుకోలేక విష ప్రచారాలా..?

**ప్రధానమంత్రిని దూషించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు. - రాహుల్ గాంధీ నాయకత్వంపై ఇండియాకూటమిలోనే నమ్మకం లేదు..**

**ఓట్ల చౌర్యం పేరిట పనికిమాలిన రాజకీయాలు.. -గతంలో ఓట్ల చోర్యానికి పాల్పడింది కాంగ్రెస్ పార్టీ కాదా - కాంగ్రెస్ పై భారతీయ జనతా పార్టీ ఆగ్రహం..**

**రాహుల్ గాంధీ ఎన్నికల కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పలేదు:శ్రీ వర్ధన్ రెడ్డి - బీహార్ ఓటమి భయంతోనే అబద్ధపు ప్రచారాలు:అందె బాబయ్య**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
చాయ్ వాలాగా బడుగు వర్గాలకు దగ్గరై మూడవసారి ప్రధానమంత్రిగా అధికారంలో ఉన్న మోదీ సాధిస్తున్న విజయాలను చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ ఓట్ల చౌర్యం అంటూ కొత్త నాటకానికి తెర తీసిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి విమర్శించారు. బిజెపిపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014కు ముందు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న ప్రధాని మోదీ గుజరాత్ మోడల్ ను దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టి ఆదర్శంగా నిలిచారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా అబ్ కీ బార్ చార్ సౌ పార్ అన్న బిజెపి నినాదానికి భయపడి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి బిజెపికి 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తారంటూ దుష్ప్రచారం చేశారని,దానివల్లనే కొన్ని సీట్లను పోగొట్టుకోవాల్సి వచ్చిందని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికల తర్వాత హర్యానా,చత్తీస్ గడ్, మహారాష్ట్ర,ఢిల్లీ లాంటి చోట్ల ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీ నాయకత్వం పై విశ్వాసం పోయిందని, ఇండియా కూటమి నుంచి 22 మంది దిగ్గజా నాయకుల ద్వారా అతనికి ప్రశ్నలు ఎదురవుతున్నాయని అన్నారు. బీహార్ లో ఓడిపోతామని తెలిసి ఒక ఫేక్ క్యాంపెనింగ్ ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా రాహుల్ గాంధీకి రాజ్యాంగం మీద నమ్మకం ఉంటే ఎన్నికల కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పలేదని ప్రశ్నించారు. అఫిడవిట్ ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలన్నారు. నెహ్రూ,ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ఇలాంటి వ్యక్తుల పాలనలో దేశం దిగజారిన పరిస్థితుల్లో ప్రధాని మోదీ వచ్చాకే దేశం అభివృద్ధి పదంలో ముందుకు నడిచిందని అన్నారు. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశం ఎందుకుతున్న సమయంలో రాహుల్ గాంధీ పాకిస్తాన్ తరహాలో, ట్రంపు తరహాలో మాట్లాడడం విచారకరమన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాతనే భారతదేశపు గొప్పతనం ప్రపంచానికి తెలిసిందని పేర్కొన్నారు. మనం ఎన్ని విమానాలు కూల్చాం..ఎంత విజయం సాధించాం అని అడగాల్సింది పోయి మన విమానాలు ఎన్ని కూలిపోయాయి అంటూ అడగడం విడ్డూరంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ తమ పదవులకు రాజీనామా చేసి,అదేవిధంగా తెలంగాణలో,కర్ణాటకలో కూడా రాజీనామాలు చేసి తిరిగి ఎన్నికల్లోకి రావాలని,అప్పుడు వాస్తవాలు బయటపడతాయని సవాల్ చేశారు. బీహార్లో ఎన్నికల కమిషన్ చిత్తశుద్ధితో పనిచేస్తూ రోహింగ్యాల ఓట్లను తొలగిస్తుందని,దీనివల్ల కాంగ్రెస్ కు చేకూరిన నష్టం ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా తన పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు రావాలని సవాల్ చేశారు. మీరు గెలిచితే ఎన్నికలు సక్రమంగా జరిగినట్టు,లేకపోతే అక్రమంగా జరిగినట్టు భావించడం సమంజసం కాదన్నారు. గతంలో 300కు పైగా సీట్లు సాధించిన మేము ప్రజల తీర్పు వల్ల 240 సీట్లకు వచ్చాము ప్రజా తీర్పును గౌరవించాం. అంతేకానీ కాంగ్రెస్ నాయకులలా ఈవీఎంల మీద నేరాన్ని తోయలేదని అన్నారు. దేశం ప్రస్తుతం కుటుంబ పాలన లేని ముక్త కాంగ్రెస్ ను కోరుతుందని అన్నారు. అభివృద్ధి,సుపరిపాలన,సామాజిక న్యాయం ప్రజలు కోరుకుంటున్నారని,అది నరేంద్ర మోదీ వల్లనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. మోదీ పాలనలో దేశం వికసిత భారత వైపు ప్రయాణిస్తుందన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరోపణలు మాని నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ద్వారా నియోజకవర్గానికి సాగునీటిని అందిస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. బిజెపి పై బురద చల్లడం మానేసి గ్రామీణ రహదారులపై శ్రద్ధ చూపాలన్నారు.

**కాంగ్రెస్ పార్టీ పచ్చి అబద్ధాలు..**
**అందె బాబయ్య**

బీహార్ ఎన్నికల నేపథ్యంలోనే ఓట్ల చౌర్యం అంటూ కాంగ్రెస్ పార్టీ పచ్చి అబద్ధాలు మాట్లాడుతుందని బిజెపి రాష్ట్ర నాయకుడు అందె బాబయ్య ధ్వజమెత్తారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ ఏం సాధించాడో చెప్పాలన్నారు. అతను ప్రధాన మంత్రి అయితే దేశాన్ని అమ్ముకుంటాడు అనే ఉద్దేశంతోనే ప్రజలు అతనికి విజయాన్ని అందించలేదన్నారు. ప్రధానిగా నరేంద్ర మోదీ సాధిస్తున్న విజయాల గురించి ప్రపంచమంతా మాట్లాడుకుంటుందన్నారు. అభివృద్ధిలో,ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న దేశాన్ని నాలుగో స్థానానికి తీసుకువచ్చిన ఘనత మోదీకి దక్కుతుందన్నారు. రాబోవు రోజులలో మూడవ స్థానానికి భారత్ చేరబోతుందని,ఇదే జరిగితే తనకు భవిష్యత్తు ఉండదన్న ఉద్దేశంతోనే రాహుల్ గాంధీ దిగజారుతున్నారని ఆరోపించారు. నరేంద్ర మోదీ ఉన్నంతవరకు కాంగ్రెస్ అధికారంలోకి రాదని,రాహుల్ గాంధీ ఆశలు వదులుకోవాలని జోస్యం చెప్పారు. నరేంద్ర మోదీని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు గాని కాంగ్రెస్ నాయకులు లేదని స్పష్టం చేశారు. ఒక ఉచిత బస్సు తప్ప కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క గ్యారెంటీ కూడా నెరవేర్చలేదని,ఎమ్మెల్యే వాటిపై దృష్టి సారించాలని అన్నారు. నరేంద్ర మోదీ ని కించపరిచే వ్యక్తులు నామరూపాలు లేకుండా పోతారని సవాల్ చేశారు. దొంగ ఓట్లు ఉంటే తీసేయమని చెప్పండి. దానికి ఎవరు అభ్యంతరం చెప్పరు. కానీ ఇలాంటి నాటకాలు ఆడడం కరెక్ట్ కాదని హెచ్చరించారు. భారతదేశంలో అగ్ర దేశంగా మార్చాలని బిజెపి ముందుకు సాగుతుందని కాంగ్రెస్ నాయకులు గానీ,ఎమ్మెల్యే గాని ఇకనైనా ఇలాంటి ఆరోపణలు మానుకోవాలని హితువు చెప్పారు. రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కమ్మరి భూపాలచారి,బీజేవైఎం రాష్ట్ర నాయకులు ప్యాట అశోక్, వంశీకృష్ణ,బిజెపి నాయకులుచెట్ల వెంకటేష్,మల్చలం మురళి,జే. నరసింహులు,గజ్జల ప్రవీణ్,బోయ కురుమయ్య,కాసోజు శివ,సాయి, శివశంకర్,ప్రశాంత్,వెంకటేష్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బంజారా భవన్ భూమిని సర్వే చేసి హద్దుబందులు కేటాయించండి..

**ఆర్డిఓ ఆఫీస్ సూపరిండెంట్ జ్యోతికి గిరిజన సంఘాల నాయకులు వినతిపత్రం అందజేత..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ప్రభుత్వం కేటాయించిన బంజార భవన్ భూమిని ఆక్రమణ నుండి కాపాడి హద్దు బందులు చూపించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గిరిజన సంఘం లంబడాకుల పోరాట సమితి షాద్ నగర్ ఆర్డిఓ సూపర్ఇండెంట్ జ్యోతి కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ శీను నాయక్ తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈశ్వర్ నాయక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ తదితరులు మాట్లాడుతూ,
షాద్ నగర్ నియోజకవర్గంలోనీ ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని గుండ్లకుంట గ్రామ రెవెన్యూ శివారులో సర్వేనెంబర్ 12/పి ఒక ఎకరా ప్రభుత్వ భూమిని తేదీ 03-8- 2023 జీవో నెంబర్ ఎన్ఐటి నెంబర్ ఎస్ ఈ/టి డబ్ల్యూ/176/2023-24 ద్వారా బంజారా భవన్ నిర్మాణం కోసం గత ప్రభుత్వం ప్రభుత్వ భూమిని కేటాయించడంతోపాటు నిర్మాణం కోసం రెండు కోట్ల రూపాయలు అంచనా వేసి కేటాయించడం జరిగిందని అట్టి భూమిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా కబ్జా చేయడం జరిగిందని కావున బంజారా భవన్ భూమిని కబ్జా నుంచి కాపాడి బంజారా భవన్ నిర్మాణం కోసం హద్దు బందులు చూపించాలని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో కోరుతున్నామని వారు అన్నారు. లేని పక్షంలో గిరిజనులందరినీ ఏకం చేసి కబ్జా నుంచి తిరిగి తీసుకునే విధంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుప్రాంగణంలో సిసి రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన న్యాయవాదులు**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** పట్టణంలో షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాలరావు తదితర కార్యవర్గం సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలసి కోర్టులో పలు అభివృద్ధి పనులకు వినతిపత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోర్టు ఆవరణలో సీసీ రోడ్డు పనులకు నిధులు కేటాయించి సిసి రోడ్డు వేయడం జరిగింది. బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సిసి రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట ఇచ్చిన వెంటనే పనులు చేయించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను వారు ప్రత్యేకంగా అభినందించారు.

## జోరుగా కురుస్తున్న వర్షాలపై సమీక్ష సమావేశం.. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..

**బడంగ్పేట్, మీర్పేట్,తుక్కుగూడ కమిషనర్లు కూడా అప్రమత్తంగా ఉండాలి..**





**ప్రజావినికిడి,(జల్పల్లి):**
మహేశ్వరం నియోజకవర్గంలోని జల్పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో వర్షాల ప్రభావం,సమస్యల పరిష్కారంపై మాజీ మంత్రి,ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.
సభలో ఆమె మాట్లాడుతూ, అధికారులు వార్డు వారీగా వర్షం ప్రభావిత ప్రాంతాల పరిస్థితులను సమీక్షించారని తెలిపారు. ముఖ్యంగా ఉస్మాన్ నగర్,నబీల్ కాలనీ,శ్రీరామ్ కాలనీ వంటి చెరువుల పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఏ సమస్య వచ్చినా వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని,విపత్కర పరిస్థితుల్లో ఒకరికి ఒకరు తోడుగా ఉండాలని ఆమె ఆదేశించారు. సానిటేషన్ సిబ్బంది, వార్డు అధికారులు ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజల కోసం అత్యవసర పరిస్థితుల్లో అమలు చేసే ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ సమావేశంలో కమిషనర్ బి. వెంకట్రావు,డీఈ,మాజీ చైర్మన్ అహ్మద్ సాది,మాజీ వైస్ చైర్మన్ యూసఫ్ పటేల్,అలాగే ఎంఐఎం,టిఆర్ఎస్, కాంగ్రెస్,బిజెపి మాజీ కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు,ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ భక్తిని చాటుకుందాం..

**సెంట్ జాన్స్ స్కూల్ లోవిద్యార్థిని విద్యార్థులకు జాతీయ జెండాను అందజేసిన పద్మా రెడ్డి..**



**ప్రజావినికిడి,(నాగోల్):**హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి సెక్రెటరీ పద్మా రెడ్డి..హర్‌ఘర్‌తిరంగా కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని జైపూరి కాలనీ లోనిసెంట్ జాన్స్ స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు జాతీయ జెండాను విద్యార్థులకు అందజేశారు.
ఈ సందర్భముగాపద్మా రెడ్డి మాట్లాడుతూ,మోదీ జీ నాయకత్వంలో ప్రారంభమైన హర్‌ఘర్‌తిరంగా ఉద్యమం,దేశ ఐక్యత సూత్రం మరియు దేశభక్తి భావనతో దేశాన్ని మరింత శక్తివంతం చేసే ప్రజా ఉద్యమంగా మారింది. ఈ కార్యక్రమం అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు తమ త్యాగం,దీక్ష, అంకితభావంతో స్వతంత్ర భారత స్వప్నాన్ని సాకారం చేయడానికి చేసిన కృషిని మనకు గుర్తు చేస్తుంది అని అన్నారు.





## హర్ ఘర్ తిరంగా ఫ్రీ ఫ్లాగ్స్ డిస్ట్రిబ్యూషన్




**ప్రజావినికిడి,(నాగోల్):**బుధవారం రోజు నాగోల్ డివిజన్ లో బీజేవైఎం ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్ హర్ ఘర్ తిరంగా లో భాగంగా జాతీయ జెండాలను రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనపల్లీ శ్రీనివాస్ రెడ్డి మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి తో కలిసి పంపిణీ చేసిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ అనంతరం తిరంగ బైక్ ర్యాలీ లో పాల్గొనడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరవేయలని అన్నారు. మహోన్నత వ్యక్తుల త్యాగాలను అందరూ గుర్తుపెట్టుకోవాలి. సైనికుల త్యాగాలను స్మరించుకోవాలి. భారతదేశం విశ్వాగురువుగా అవతరిస్తుంది.. ప్రధాని నరేంద్ర మోడి నాయకత్వంలో శక్తి వంతమైన దేశంగా భారత్ ఎదుగుతున్నదిఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు,బీజేవైఎం నాయకులు మహిళ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సమావేశాలు ఎందకు?

బీహార్‌లో ఓట్ల సవరణలో జరిగిన అవతవకలు వేరు...పార్లమెంట్‌లో చర్చించాల్సిన అంశాలు వేరు. ఈ రెంటినీ ఒకే గాటన కట్టిన విపక్షాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వృధా చేశాయి. సమస్యలపై చర్చించే అవకాశం ఉన్నా...ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయలేదు. కేవలం ఆందోళనతో తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. పార్లమెంట్‌ను స్తంభింపచేయడమే అతిపెద్ద గోల్ అన్నట్లుగా విపక్షాల తీరు కొనసాగింది. దీంతో జూలై 21న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల్లో ఒక్కటే చర్చ జరిగింది. ఆపరేషన్ సిందూర్ తప్ప మరో అంశం చర్చకు రాలేదు. దీనికి విపక్షాలదే బాధ్యత. వీలైనన్ని ఎక్కువ సమస్యలు, ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను లేవనెత్తి చర్చించివుంటే బాగుండేది. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై చర్చ జరిపించడం కోసం అధికారంలో ఉన్నవారు ఎప్పుడూ ముందుకు రారు. అయితే వాయిదా తీర్మానాల రూపంలో వాటిని ప్రస్తావిస్తే కుదరదు. పార్లమెంట్ నిబంధనల మేరకు చర్చను కోరివుంటే బీహార్ ఓట్ల సవరణ అంశం కూడా చర్చకు వచ్చేది. కానీ విపక్షాలకు అలా చేయడం ఇష్టం లేదు. గందరగళం సృష్టిస్తేనే మంచిది. పార్లమెంటు సమావేశాలు ఒకప్పుడు అర్థవంతమైన చర్చలు, వాదోపవాదాలతో ఎంతో ఆసక్తి కలిగించేవి. ప్రధాన సమస్యలపై చర్చకు ప్రభుత్వాలు కూడా అనుమతించేవి. అయితే ఆనాటి నాకులు వేరు. వారు ఎంతో హుందాతనం కలిగిన వారు. కానీ ఇప్పుడు విపక్షాలకు సమస్యలపై చర్చ చేయడం కన్నా ప్రభుత్వం విమర్శలుచేశామా, పార్లమెంట్ నడవకుండా చేశామా లేదా అన్నదే ముఖ్యంగా కనిపిస్తోంది. అందుకే ఈ వర్షాకాల సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్‌పై తప్ప ఏ అంశంపైనా చర్చ జరగకుండా పోయింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పార్లమెంటులో ప్రభుత్వం ఏదైనా జవాబు చెబుతుందా అని ప్రతిపక్షాలతో పాటు ప్రజలు కూడా ఆశించారు. కానీ రెండు రోజుల సుదీర్ఘ చర్చ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుదీర్ఘ ప్రసంగం తర్వాత కూడా అనేక ప్రశ్నలకు జవాబులు లభించకుండా మిగిలిపోయాయి. ముఖ్యంగా పహల్గామ్ సంఘటనకు



దారి తీసిన భద్రతా వైఫల్యం నుంచి ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల్లోనే ముగించిన తీరుపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి. పాక్‌కు బుద్ధి చెప్పే అవకాశం వచ్చినా కాల్పుల విరమణకు అంగీకరించడం జరిగింది. ఇకపోతే ఈ ఆపరేషన్ తరవాత పాక్ పట్ల అమెరికా స్నేహంగా వ్యవహరించడం చూస్తున్నాం. సంఘటనకు కారకులైన ఉగ్రవాదుల ఆచూకీ, విదేశాంగ విధానం గురించి ప్రజల్లోను, ప్రతిపక్షాల్లోనూ ఉన్న ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. ఇకపోతే బిహార్‌లో ఎస్ఐఆర్ పేరిట జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ గురించి ప్రతిపక్షాలు తీవ్ర గందరగోళం సృష్టిస్తున్న ప్పటికీ దానిపై మాట్లాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు.ఎస్ఐఆర్‌పై గందరగోళం జరుగుతున్న సమయం లోనే ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కర్ణాటకలో ఒక అసెంబ్లీ నియోజకవర్గంలోనే లక్షకు పైగా బోగస్ ఓట్ల పోలింగ్ జరిగిందని ఆయన సాక్ష్యాధారాలతో బయటపెట్టారు. దేశంలో ఎన్నికల కమిషన్ బీజేపీని గెలిపించేందుకు చేసే ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఓట్ల చోరీ జరుగుతోందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ పైనే కాదు, ఓట్ల చోరీపై కూడా ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టి చర్చను డిమాండ్ చేశారు. అయితే ఈ అంశాలపైచర్చకు పార్లమెంట్ రూల్స్ ప్రకారం అవకాశం ఉంది. కానీ విపక్షాలు దానిని ఉపయోగించు కోలేదు. పార్లమెంటులో చర్చించి ఎన్నికల సంస్కరణలపై ప్రతిపక్షాలతో కలిసి ఏకాభిప్రాయం తెచ్చేందుకు ప్రయత్నిస్తే బాగుండేది. ఒక్క బీహార్ గురించి కాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై చర్చించి ఉంటే విపక్షాలకు గౌరవం దక్కేది. దేశానికి ప్రయోజనం కలిగేది. దొంగ ఓట్లు లేకుండా పర్మినెంట్ ఓటర్ల ముసాయిదా ఉండేలా చేయించుకునే అవకాశం ఉండేది. అయితే విపక్షాల లక్ష్యం వేరు కనక వారు ఆ దిశగా ఆలోచన చేయలేదు. పార్లమెంటును సాగనివ్వకపోవడం వల్ల ప్రతిపక్షాలకు ప్రయోజనం లభించక పోవచ్చు. ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు జవాబు ఎప్పలేకపోతే,పార్లమెంటును వాయిదా వేసివుంటే విపక్షాల వాదనకు ప్రజల్లో ఆమోదం లభిస్తుంది. ప్రభుత్వం ప్రజలకు జవాబుచెప్పుకోలేని పరిస్థితిలో పడుతుంది. ప్రతిరోజూ పార్లమెంటు ఆవరణలో ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలు, ఎన్నికల కమిషన్‌కు ఊరేగింపుగా వెళ్ళి అనేకమంది అరెస్టు కావడం వంటి సంఘటనలు కావాలని కోరుకున్నవే. విపక్షాలు గందరగోళానికి ప్రాధాన్యం ఇచ్చారే తప్ప సమస్య పరిష్కారం కోసం కాదన్నది ముమ్మాటికీ నిజం. మొత్తంగా పార్లమెంట్ సమావేశాలను విపక్షాలు కావాలనే దుర్వినియోగ పరిచారు. కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేసిన వ్యవహారం తప్ప మరోటి కాదు. ఇదే సమయాన్ని ప్రజల కోసం ఉపయోగిం చుకుని, ఆయా అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసి ఉంటే బాగుండేది. విపక్షాల తీరు కారణంగా జిఎస్టి, ధరలు,నిరుద్యోగం, అమెరికాతో సంబంధాలు వంటి అనేకానేక అంశాలు చర్చకునోచుకోకుండా పోయాయి. గత ఐదారేళ్లుగా ఇలాగే జరుగుతోంది. ఇది వాంఛనీయంకాదు. పార్లమెంట్ అన్నది ప్రజల సమస్యలను చర్చించడానికి అన్న విషయం మరచిపోతున్నారు. అధికార, విపక్షాలకు ఇదో తంతుగా మారింది. ప్రజలు ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. ఓట్లు వేశారా, అధికారంలో ఉన్నామా లేదా అన్న తీరుమారాలి. ప్రధాన సమస్యల విషయంలో ఇకముందు అయినా పద్దతి మారాలి.

# అన్ని వైపులా విమర్శలు...

## మినిమమ్ బ్యాలెన్స్ తగ్గించిన ఐసీఐసీఐ బ్యాంక్




దేశంలోని రెండో అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంక్ అయిన ఐసీఐసీఐ బ్యాంక్, కొత్తగా తెరిచే సేవింగ్స్ ఖాతాలపై కనీస సగటు బ్యాలెన్స్ (ఎంఏబీ) విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. కొద్ది రోజుల క్రితం కనీస బ్యాలెన్స్‌ను భారీగా పెంచి విమర్శల పాలైన ఈ బ్యాంక్, తాజాగా కస్టమర్ల నుంచి వచ్చిన తీవ్ర వ్యతిరేకతతో తన నిర్ణయాన్ని మార్చుకుంది. పెంచిన ఛార్జీలను గణనీయంగా తగ్గిస్తూ కొత్త ప్రకటన విడుదల చేసింది.కొత్త నిబంధనల ప్రకారం, నగర ప్రాంతాల్లోని కొత్త కస్టమర్లు తమ ఖాతాల్లో నిర్వహించాల్సిన కనీస సగటు బ్యాలెన్స్‌ను రూ. 50,000 నుంచి రూ. 15,000కు తగ్గించారు. వాస్తవానికి, కొన్ని రోజుల క్రితం ఈ పరిమితిని రూ. 10,000 నుంచి ఏకంగా రూ. 50,000కు పెంచడంతో ఖాతాదారుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీంతో బ్యాంక్ యాజమాన్యం దిగివచ్చి ఈ సవరణ చేసింది. అయితే, పాత నిబంధనతో పోలిస్తే ఇది ఇప్పటికీ రూ. 5,000 ఎక్కువగానే ఉంది.అదేవిధంగా, పట్టణ (సెమీ-అర్బన్) ప్రాంతాల్లోని కొత్త ఖాతాదారులకు కూడా ఊరట కల్పించారు. ఇక్కడ కనీస బ్యాలెన్స్ పరిమితిని రూ. 25,000 నుంచి రూ. 7,500కు తగ్గిస్తున్నట్లు బ్యాంక్ ప్రకటించింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పాత కస్టమర్ల కనీస బ్యాలెన్స్ నిబంధనలో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదు. వారి ఖాతాల్లో ప్రస్తుతం ఉన్న రూ. 5,000 కనీస బ్యాలెన్స్ నిబంధనే కొనసాగుతుంది.కాగా, దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బీఐ) 2020లోనే తమ సేవింగ్స్ ఖాతాలపై కనీస బ్యాలెన్స్ నిబంధనను పూర్తిగా రద్దు చేసింది. ఇతర బ్యాంకులు కూడా సాధారణంగా రూ. 2,000 నుంచి రూ. 10,000 మధ్యలోనే కనీస బ్యాలెన్స్‌ను నిర్ధారించాయి. ఈ నేపథ్యంలో ఐసీఐసీఐ బ్యాంక్ భారీగా బ్యాలెన్స్ పెంచడం తీవ్ర చర్చనీయాంశం కాగా, విమర్శల నేపథ్యంలో వెనక్కి తగ్గడం గమనార్హం.

# సింధు జలాల ఒప్పందం ఆపితే తీవ్రచర్యలు

## మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతాం

## మరోమారు పాక్ ప్రధాని ప్రేలాపనలు



ఇస్లామాబాద్,**ఆగస్టు13ప్రజావినికిడి:**సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో అల్లాడిపోతున్న పాక్ నేతలు ఏం చేయాలో పాలుపోక నోటికి పని చెబుతున్నారు. యుద్ధోన్మాదంతో ఊగిపోతూ పిచ్చి ప్రేలాపనలకు దిగుతున్నారు. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత్‌పై నోరు పారేసుకున్నారు. భారత్‌కు ఎన్నడూ మర్చిపోలేని గుణపాఠం చెబుతామంటూ హెచ్చరించారు. నీటిని అడ్డుకుంటామంటూ బెదిరింపులకు దిగుతున్న ఈ శత్రువుకు నేను ఒకటే చెబుతున్నా.. మా నీటిలో మీరు ఒక్క చుక్కను కూడా తీసుకోలేరు. నీటిని అడ్డుకుంటున్నామంటూ మీరు బెదిరింపులకు దిగుతున్నారు. కానీ ఇలాంటి పని చేస్తే పాక్ మీకు ఎన్నటికీ మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతుందని వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని ఈ కామెంట్స్ చేశారు. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందం పాక్‌కు జీవనాడి అని పాక్ ప్రధాని అన్నారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇటీవల పాక్ విదేశాంగ శాఖ.. ఒప్పందం అమలును కోరుతూ భారత్‌కు లేఖ రాసింది. 'సింధు నదీ జలాల ఒప్పందాన్ని ఎప్పటిలాగే అమలు చేయాలని భారత్‌ను కోరుతున్నాము. ఒప్పందానికి కట్టు-బడి బాధ్యతలు నిర్వర్తించాలని కోరుతున్నామని పాక్ విదేశాంగ శాఖ ఎక్స్ వేదికగా కూడా పోస్టు పెట్టింది. ఈ నేపథ్యంలో పాక్ ప్రధాని మళ్లీ రెచ్చిపోయారు. ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్, మరో నేత బిలావల్ భుట్టో కూడా భారత్‌పై యుద్ధోన్మాదంతో రెచ్చిపోతూ నోటికొచ్చినట్టు- మాట్లాడారు. భారత్‌ను ఉద్దేశిస్తూ మునీర్ అణుయుద్ధ హెచ్చరికలు చేశారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు- సగం ప్రపంచం అంతమవు తుందని వార్నింగ్ ఇచ్చారు. ఇక భారత్‌కు వ్యతిరేకంగా పాక్ ప్రజలు ఏకం కావాలని బిలావల్ భుట్టో పిలుపు నిచ్చారు.

---------------

# శ్రీవారికి బంగారు లక్ష్మీ కానుక

## బెంగళూరు భక్తుడి విరాళం




తిరుమల,**ఆగస్టు13ప్రజావినికిడి:**బెంగళూరుకు చెందిన కేఎం శ్రీనివాసమూర్తి అనే భక్తుడు బుధవారం ఉదయం తిరుమల శ్రీవారిని అలంకరించేందుకు రూ.25 లక్షల విలువైన వజ్రం, వైజయంతి పొదిగిన 148 గ్రాముల బంగారు లక్ష్మీ పతకాన్ని విరాళంగా అందించారు. ఈమేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టిటిడే అదనపు ఈవో వెంకయ్య చౌదరికి ఆభరణాన్ని అందజేశారు. బెంగళూరుకు చెందిన కల్యాణ్ రామన్ కృష్ణమూర్తి అనే భక్తుడు బుధవారం టిటిదే శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందజేశారు. ఈమేరకు టిటిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరికి విరాళంగా డీడీని అందజేశారు.

# ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం వద్దు..



## ఏపీని 'గ్రీన్ ఎనర్జీ కారిడార్'గా తీర్చిదిద్దుతామన్న చంద్రబాబు

- **ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం వేసే ప్రసక్తే లేదు: సీఎం చంద్రబాబు**
- **వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం వేయొద్దని అధికారులకు ఆదేశం**
- **ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలపై దృష్టి సారించాలని కీలక సూచన**
- **పంపిణీ నష్టాలు, బహిరంగ మార్కెట్ కొనుగోళ్లు తగ్గించాలని స్పష్టం**
- **వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు వద్దని తేల్చిచెప్పిన ముఖ్యమంత్రి**

అమరావతి**ఆగస్టు13ప్రజావినికిడి:**
ఆంధ్రప్రదేశ్‌ను 'గ్రీన్ ఎనర్జీ కారిడార్'గా తీర్చిదిద్దాలని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అదే సమయంలో, విద్యుత్ ఛార్జీలు పెంచి వినియోగదారులపై ఎలాంటి భారం మోపవద్దని ఆయన స్పష్టం చేశారు. బుధవారం అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో విద్యుత్ సరఫరా, పెట్టుబడులు, ఛార్జీల తగ్గింపు వంటి కీలక అంశాలపై సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.
ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్ర విద్యుత్ రంగంలో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. "భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదే. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి, ఆ ప్రయోజనాలను ప్రజలకు అందించాలి," అని ఆయన పేర్కొన్నారు. రాబోయే రెండు, మూడేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం 8.9% పెరిగే అవకాశం ఉందని, ఈ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని పెంచాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతికతను ఉపయోగించి అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి చేసే మార్గాలను అన్వేషించాలని అన్నారు.
వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం వేసే ప్రసక్తే లేదని తేల్చిచెప్పిన సీఎం, ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను అన్వేషించాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఏపీ ట్రాన్స్‌కో ఆధీనంలో ఉన్న ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌ను లీజుకు ఇవ్వడం ద్వారా అదనపు ఆదాయం సంపాదించవచ్చని తెలిపారు. ఈ విధానం ద్వారా దాదాపు రూ.7 వేల కోట్ల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందని అంచనా వేశారు. బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోళ్లను గణనీయంగా తగ్గించాలని, యూనిట్ కొనుగోలు వ్యయాన్ని రూ.4.80కి పరిమితం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎస్ విజయానంద్ ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించారు.

**నష్టాలు తగ్గించి.. కొనుగోళ్లు నియంత్రించాలి**

రాష్ట్రంలో 9 శాతంగా ఉన్న విద్యుత్ పంపిణీ నష్టాలను గణనీయంగా తగ్గించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఫీడర్లను సమర్థవంతంగా నిర్వహించడం, స్థానికంగా ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను అక్కడే వినియోగించడం ద్వారా ట్రాన్స్‌మిషన్ నష్టాలను అరికట్టవచ్చని అన్నారు. గతంలో తాను ప్రవేశపెట్టిన ఎనర్జీ ఆడిటింగ్ విధానాన్ని మళ్లీ అమలు చేసి విద్యుత్ చౌర్యాన్ని, నష్టాలను గుర్తించాలని సూచించారు. పెరిగే డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు విద్యుత్ కొనుగోళ్లకు బదులుగా 'పవర్ స్వాపింగ్' వంటి విధానాలను అనుసరించాలని తెలిపారు.

**సౌర, పవన విద్యుత్‌కు పెద్దపీట**

థర్మల్ విద్యుత్ యూనిట్‌కు రూ.5 నుంచి రూ.6 ఖర్చవుతుండగా, పవన విద్యుత్‌కు కేవలం రూ.4.6 మాత్రమే వ్యయం అవుతోందని సీఎం గుర్తుచేశారు. రాష్ట్రంలో 65 గిగావాట్ల పవన విద్యుత్ ఉత్పత్తికి అవకాశాలున్నాయని, ఆ దిశగా ప్రాజెక్టులను ప్రోత్సహించాలని అన్నారు. రాయలసీమలో పంప్డ్ ఎనర్జీ ప్రాజెక్టులకు విస్తృత అవకాశాలున్నాయని పేర్కొన్నారు. పీఎం-సూర్యఘర్ సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని వేగవంతం చేయాలని, ప్రతి నియోజకవర్గంలో కనీసం 10 వేల ఇళ్లకు ఈ పథకాన్ని వర్తింపజేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఈ పథకం పురోగతిపై ప్రతినెలా తానే స్వయంగా సమీక్షిస్తానని స్పష్టం చేశారు.
అలాగే, వ్యవసాయానికి ఎక్కడా స్మార్ట్ మీటర్లు బిగించవద్దని సీఎం చంద్రబాబు కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. పాతబడిన విద్యుత్ లైన్లను గుర్తించి, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు 'ప్రెడిక్టివ్ మెయింటెనెన్స్' టెక్నాలజీని వాడాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

# ఎపి హైకోర్టులో నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం



అమరావతి,**ఆగస్టు13ప్రజావినికిడి:**ఎపి హైకోర్టు న్యాయమూర్తులుగా బుధవారం నలుగురు న్యాయమూర్తులు ప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ నూనేపల్లి హరినాథ్, జస్టిస్ మండవ కిరణ్మయి, జస్టిస్ జగడం సుమతి, జస్టిస్ న్యాపతి విజయ్ లు ప్రమాణస్వీకారం చేశారు. వీరందరితో హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా సీజే నలుగురు న్యాయమూర్తులకు అభినందనలు తెలిపారు. జస్టిస్ కిరణ్మయి, హరినాథ్, సుమతి, విజయ్ లు 2023 అక్టోబర్ 21 న హైకోర్టు అదనపు న్యాయ మూర్తులుగా నియమితులయ్యారు. అయితే వారి పదవీ కాలం అక్టోబర్ 20 న ముగియనుంది. ఈ నేపథ్యంలోనే వారిని హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా నియమించాలంటూ ఇటీ-వల సుప్రీం కోర్టు కొలీజియం సిఫారసు చేసింది. ఈ పరిణామంతో హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తుల సంఖ్య మొత్తం 24కి చేరింది.

# భారతదేశ యువశక్తిపై పంజా విసురుతున్న నార్కో టెర్రరిజం

## అప్రమత్తమైన తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి -స్వయంగా దీనిపైన చర్యలు తీసుకుంటున్న వైనం

## తెలంగాణ ను డ్రగ్ ఫ్రీ తెలంగాణ చేద్దాం, - డాక్టర్ సమ రవీందర్ రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్

**ప్రజావినికిడి,(రాజేంద్రనగర్):**
ఈరోజు ప్రపంచమంతా పెనుభూతంగా మారి విస్తరిస్తున్న ప్రధాన సమస్య డ్రగ్ సమస్య ఇది ప్రపంచానికి సవాల్ గా మారింది. ఈ డ్రగ్ పాచ్యాత్య దేశాల్లో ఎప్పటి నుండో ఉంది. కానీ ఇప్పుడు జనాభాలో అతిపెద్ద దేశమైన యువత ఎక్కువగా ఉన్న భారతదేశానికి పెను ప్రమాదంగా మారబోతుంది. ఈ నేపథ్యంలోనే మనదేశంలో అనేక రాష్ట్రాలు ఉక్కు పాదం మోపడానికి సమాయత్తం అవుతున్నాయి.

ఈ నేపథ్యంలోనే ఒక అడుగు ముందుకేసి తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టి డ్రగ్ ఫ్రీ తెలంగాణగా మార్చాలని పట్టుదలతో ఉంది.

ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో ఈగల్ అనే డ్రగ్ వ్యతిరేక పోలీస్ శాఖ ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి డ్రగ్స్ రవాణా చేసే వారిపై,అమ్మే వారిపై, ఉపయోగించే వారిపై ఉక్కు పాదం మోపే విధంగా కసరత్తు చేసింది.

ఈ డ్రగ్ ప్రభావాన్ని చూస్తే ఇది టెర్రరిజం కన్నా ఎక్కువ ప్రమాద కారి అందుకే ఇది నార్కో టెర్రరిజం ఇది ఇటీవలే ప్రాముఖ్యం లోకి వచ్చిన ఒక పదం.

టెర్రరిజం దేశాలకు, ప్రజలకు ఎంత ప్రమాదమో అంతకంటే ఎక్కువ ప్రమాదం.

ఈ నార్కో టెర్రరిజం వల్ల సమాజానికి తీరని నష్టం జరుగుతుంది.

### నార్కో టెర్రరిజం అంటే ఏమిటి ?


ఒక నేరపూరితమైనటువంటి,చట్ట వ్యతిరేకమైన నెట్వర్క్ ద్వారా ఒక నిర్మాణాత్మకమైనటువంటిసామూహిక చర్య. దీని ద్వారా ఒక దేశంలోని రాజకీయ,ఆర్థిక, సాంఘిక సాంస్కృతిక,లక్ష్యాల ఆధారంగా ఆ దేశాన్ని విచ్ఛిన్నం చేయడమే నార్కో టెర్రరిజం యొక్క ముఖ్య లక్షణంగా ఉంటుంది. ఎక్కడో మధ్య అమెరికాలో తయారయేటువంటి మత్తు పదార్థాలను మన దేశంలోకి మన చుట్టూ ఉన్న పొరుగు దేశాలు విచ్చలవిడిగా వివిధ మార్గాల ద్వారా మనదేశంలోకి పంపిస్తున్నాయి.

సముద్ర మార్గాల ద్వారా,డ్రోన్స్ ద్వారా,వాళ్ళు ఏర్పరచుకున్న నెట్వర్క్ లోని మనుషుల ద్వారా దేశంలోకి చొ ప్పించే ప్రయత్నం చేస్తున్నారు. బార్డర్ రాష్ట్రాలైనటువంటి జమ్మూ కాశ్మీర్,గుజరాత్, పంజాబ్,హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర లాంటి రాష్ట్ర సరిహద్దుల గుండా కూడా ఏజెంట్లను నియమించుకొని దేశంలోకి డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. ఇంత దృఢంగా మన దేశంలోకి డ్రగ్స్ పంపించడంలో ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ఏ దేశానికైనా యువతనే వెన్నెముక కాబట్టి అత్యధికంగా మన దేశం యువతను కలిగి ఉంది. కనుక మన యువతను నిర్వీర్యం చేస్తే దేశ భవిష్యత్తు నాశనం అవుతుంది అనే కుయుక్తితోని మన దేశంపై డ్రగ్స్ ద్వారా దండయాత్ర చేస్తున్నారు. అందులో ముఖ్యంగా విద్యాలయాలలోని విద్యార్థుల పైన దృష్టి పెట్టి యువతను ప్రభావితం చేసే విధంగా ప్రయత్నిస్తున్నారు.

దాని ఫలితం గా స్కూల్ల దగ్గర,కాలేజీల దగ్గర,గంజాయి చాక్లెట్లు,పబ్బుల్లో, రిసార్ట్లో ,మొదట ఫ్రీగా డ్రగ్స్ రుచి చూపించి చివరగా బానిసలు చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నారు.

### డ్రగ్స్ రకాలు

ఒకటి సహజమైన డ్రగ్స్,
రెండు సింథటిక్ డ్రగ్స్,
సహజమైన డ్రగ్లను పరిశీలిస్తే గంజాయి ప్రధానంగా వాడేటువంటి మత్తు పదార్థం.
గంజాయి ద్వారా తీసి ఆయిలు హాష్ ఆయిల్,మరిజున ప్లాంట్స్,పాపి ప్లాంట్స్,కోకా ప్లాంట్స్ లాంటివి.
సింథటిక్ డ్రగ్స్ ను పరిశీలిస్తే.
అల్ఫాజూలం, ఎంపీటమైన్, ఓపియం,పౌడర్ రూపంలో కొకైన్ హేరాయిన్,పేపర్ రూపంలో ఉండే ఎల్ ఎస్ డి బ్లాట్స్,మాత్రల రూపంలో ఉండే ఎస్టాసీ పిల్స్, ద్రవ రూపంలో ఉండే పెంటనిల్,మార్ ఫైన్,కేటమైన్,కోడైన్ అనే దగ్గు మందు, వైట్నర్ లాంటివి రసాయనిక పదార్థాలు కలిపిన మత్తుమందులు..




పబ్బుల్లో క్లబ్బుల్లో రిసార్ట్లో సాధారణంగా అత్యధిక మతిచ్చే రసాయనిక పదార్థాల కలయిక తో కూడిన ముతదార్థాలు వాడుతారు.

ఈ మత్తు పదార్థాలకు చదువుకున్న, చదువురాని,వయసు సంబంధం లేకుండా పోతుంది. ఇటీవల మంచి ఉన్నత విద్యావంతులు ఉద్యోగులు సాఫ్ట్వేర్ ఎంప్లాయిస్, సమాజంలో అత్యంత పలుకుబడి కలిగిన వ్యక్తులు,వృత్తి తో సంబంధం లేకుండా డాక్టర్ లాంటి వృత్తిలో ఉన్న వాళ్ళు కూడా ఈ మత్తుకు బానిసలుగా మారారు. అత్యంత బాధాకరమైన విషయం ఏంటంటే పాఠశాల విద్యార్థులకు, మహిళలకు కూడా ఈ మత్తు పదార్థాల అలవాటు ప్రారంభమైంది. ఇది ఏమాత్రం ఉపేక్షించదగ్గ విషయం కాదు.

ఈ మత్తు పదార్థాలు మాదిగ యువత కు ఎక్కువగా ఆకర్షించబడతాయి కారణం యువకులు ఒక ప్రయోగాత్మక దశలో ఉంటారు. కాబట్టి ఒకసారి ప్రయోగం చేద్దాం అనేటువంటి ఆలోచన ఎక్కువగా యువకులకు ఉంటుంది కాబట్టి డ్రగ్స్ అక్కడ నుంచి అలవాటు కావడానికి అవకాశం ఉంది.

మనిషి సంతోషానికి కారణం మెదడులో రిలీజ్ అయ్యే డోపోమైన్ అనే సంతోషకరమైన హార్మోన్. ఈ సంతోషకరమైనటువంటి హార్మోన్ డ్రగ్ ద్వారా కూడా విడుదలవుతుంది. అందుకే ఒకసారి డ్రగ్స్ కు అలవాటైన వ్యక్తి డొప మయిన్ అనే హార్మోన్ కోసం పదేపదే మళ్లీ మళ్లీ కావాలని కోరుకొని శరీరంలోని అవయవాలు చెడిపోయి,చివరకు అనారోగ్యం పాలై, మరణం పొందుతాడు.

డ్రగ్ దుర్వినియోగం అనేది ప్రపంచవ్యాప్తంగా పట్టిపీడిస్తున్న మహమ్మారిగా తయారైంది. ఈ డ్రగ్ అలవాటుకు బానిసలైన వ్యక్తుల కుటుంబాలు వారి వ్యక్తిగత జీవితాలు వారు ఉండే సమాజానికి ప్రమాదకరంగా మారాయి. ఈ డ్రగ్ విచ్చలవిడిగా వాడడం వల్ల,ఈ వ్యసనం వారి భౌతిక ఆరోగ్యానికి, మానసిక ఆరోగ్యానికి భావోద్వేగ కంగు బాటుకు కారణం అవుతుందటంలో సందేహం లేదు. మరి ఇంతటి ప్రమాదకారిగా ఉన్నటువంటి డ్రగ్ దుర్వినియోగ క్రమంలో దాని కారణాలు ఒకసారి పరిశీలిస్తే.

**బైలాజికల్ కారకాలు.**
జీవ సంబంధమైన కారకాలు కూడా వ్యక్తుల డ్రగ్ దుర్వ్యసనలో ప్రధాన పాత్ర వహిస్తాయి కొన్నిసార్లు జెనటికల్ సంబంధమైన కారణాలు కూడా డ్రగ్ అడిక్షన్ కు కారణంగా నిలుస్తాయి వాళ్ళు గర్భంలో ఉన్నప్పుడు గానీ వారి కుటుంబంలో మత్తు పదార్థాలు తయారు చేస్తున్నటువంటి క్రమంలో గానీ ఇలాంటి డ్రగ్ అలవాటుకు గురి అయ్యే అవకాశం ఉంది.

**మానసిక సంబంధమైన కారకాలు.**
వ్యక్తులు ఈ డ్రగ్ దుర్వినియోగానికి పాల్పడడానికి వారి యొక్క మానసిక సంబంధమైన కారకాలు ప్రధానంగా దోహద పడతాయి. ఆనందం ఎక్కువైనా, బాధ ఎక్కువైనా మానసిక కారకాలుగా తీసుకొచ్చు. ఉదాహరణకు డిప్రెషన్ ఆందోళన,ఆర్థిక పతనం,ఏదో ఆనందం పొందాలి అనే కోరికల వల్ల వ్యక్తులు ఈ దుర్ వ్యసనానికి పాల్పడతారు దీనిని ఒక సొంత, సంతోషకరమైనటువంటి వస్తువుగా భావించడం కూడా ఈ అలవాటుకు కారణం.

### పరిసరాల ప్రభావం.

మత్తుకు అలవాటైన వ్యక్తులు ఉండేటువంటి పరిసరాలు వారి ఫ్యామిలీ మెంబర్ ప్రవర్తన వాళ్ల రోజు ఎక్కువ కాలం గడిపేటువంటి పరిస్థితిలు వారి చుట్టూ ఉన్నటువంటి సామాజిక పరిస్థితులు తన ఎక్కువగా కలిసి నటువంటి వ్యక్తుల యొక్క శీలాలు మరియు వాళ్ల చదువుతున్న ప్రదేశాల్లో వాళ్ళు ఉద్యోగాలు చేసే ప్రదేశాల్లో సమకాలీకుల ఒత్తిడి మరియు వారి ప్రభావశీలమైన ప్రభావం అలాగే ప్రయోగాలు చేద్దాం అనేటువంటి సమూహాల మధ్య ఉండడం కూడా ఈ డ్రగ్ దుర్వినిగానికి కారణంగా నిలుస్తుంది.

### సాంఘిక కారణాలు.

అలవాటు ఉన్న వ్యక్తులు వారు ఉండే సొసైటీ లక్షణాలు సంస్కృతిగా లక్షణాలు కుటుంబ ఆచార వ్యవహారాలు అతను పాల్గొనే టువంటి సోషల్ మూమెంట్స్, సాంఘిక సమూహాలు కూడా వ్యక్తులను డ్రగ్స్ వైపు మళ్ళించే అవకాశాలు ఉన్నాయి.

### ఈ డ్రగ్ ను వ్యక్తులు ఎందుకు తీసుకుంటారు?

దగ్గ బానిసలు అయినటువంటి వ్యక్తులు డ్రగ్ వారి సమస్యలకు ఒక సొల్యూషన్ గా భావిస్తారు. కానీ వారికి తెలియని విషయం ఏంటంటే డ్రగ్ చివరకు వాళ్ళ ఆరోగ్యానికి ప్రాణానికి ప్రాబ్లం అయి కూర్చుంటుందని. అలాగే ఒక సమస్య వచ్చిందని దానికోసం బ్రగ్ తీసుకుంటే ఆ డ్రగ్ తన యొక్క మానసిక శారీరక అవయవాల పైన అత్యంత ప్రమాదకరమైన ప్రభావం చూపించి అదే ఒక పెద్ద ప్రాబ్లం గా పరిగణిస్తుంది అని తెలుసుకోలేకపోవడం.

డ్రగ్ దుర్వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను ఒకసారి పరిశీలిస్తే.

**ప్రత్యక్షంగా వ్యక్తి ఆరోగ్యం పైన ప్రభావం.**
రఘు ప్రత్యక్షంగా మట్టి యొక్క గుండె యొక్క రక్తనాళాల పైన చూపుతుంది అలాగే కాలేయం ను ధ్వంసం చేస్తుంది. శ్వాసకోశ సమస్యలను తెచ్చిపెడుతుంది తన యొక్క ఇమ్యూనిటీ సిస్టంను క్రమంగా పూర్తిగా దెబ్బతిస్తుంది.

**మానసిక ఆరోగ్యం పై ప్రభావం**
మానసిక ఆందోళన గురి కావడం ఎప్పుడూ ఒంటరిగా ఉండాలని ఆశిస్తూ ఉండడం ఫ్యామిలీకి సమాజానికి దూరంగా ఉండాలని ఆలోచన కలిగి ఉండడం ఇంకా మత్తు కావాలని కోడం ఏ పని మీద ఏ వృత్తి మీద ఆసక్తి లేకపోవడం కుంగుబాటుకు గురికావడం మల్టిపుల్ ఆలోచనలు ఒకేసారి చేయడం ఆత్మహత్య చేసుకోవాలని ఆలోచనలు రావడం ఆనందం కోసం ఏం చేసినా తప్పు లేదు అనుకోవడం లాంటి మానసిక దుర్బల పరిస్థితులు కూడా ఎదుర్కునే అవకాశం ఉంటుంది.

### సాంఘిక ఆర్థిక జీవితం పై ప్రభావం

డ్రగ్స్ అలవాటు ఉన్న వ్యక్తుల సాంఘిక జీవనం పూర్తిగా దెబ్బతిని మొదటిగా కుటుంబ స్టబిలిటీ దెబ్బతింటుంది కుటుంబ కలహాలు పెరుగుతున్నాయి భార్యాభర్తల మధ్య అన్నదమ్ముల మధ్య సంబంధాలు దెబ్బతింటాయి వారికి సమాజంలో గౌరవం కూడా పోతుంది స్నేహితుల మధ్యన ఉద్యోగం చేస్తే కొలీగ్స్ మధ్యన చాలా ఇబ్బందిగా జీవనం గడపాల్సిన పరిస్థితి. అలాగే డ్రగ్స్ అలవాటు పడిన తర్వాత ఎంత కష్టమైనా ఎంత ఆర్థికవారమైన వాడాలనే బలమైన కాంక్షతో ఉంటారు. దానికోసం తన దగ్గర ఉన్న ద్రవ్యం మొత్తాన్ని ఖర్చుపెట్టడం సరిపోకపోతే దొంగతనాలు,దోపిడీలు,మోసాలు కూడా చేయడానికి వెనకాడని పరిస్థితులు ఇటీవల మనం ఇలాంటివి సాధారణంగా చూస్తున్నాం.

### చట్టపరమైన సమస్యలు.

ఇటీవల ప్రభుత్వాలు తీసుకుంటున్న కట్టమైనటువంటి చర్యల వల్ల డ్రగ్స్ అలవాటు ఉన్న వ్యక్తులకు చట్టపరంగా అనేక సమస్యలు ఎదురవుతాయి పట్టుబడినప్పుడు వారి నేరస్థ చేయడం భారీగా జరిమానా విధించడం అవసరమైతే జైలు శిక్ష కూడా వేయడానికి చట్టాలు కఠినంగా ఉన్నాయి. దీనివల్ల వ్యక్తి అన్ని విధాలుగా నష్టపోయే అవకాశం కూడా ఉంటుంది.

### డ్రగ్ దుర్వినియోగం,దాని లక్షణాలు

**భౌతికంగా కనిపించే లక్షణాలు..**
కళ్ళు ఎప్పుడు ఎర్రగా ఉండడం అకస్మాత్తుగా బరువు పెరగడం గాని బరువు తగ్గడం గాని

అసందర్భ ప్రవర్తన,శరీరంపై సమన్వయం కోల్పోవడం స్థిరంగా మాట్లాడలేకపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి.

**ప్రవర్తన లక్షణాలు**
అకస్మాత్తుగా తనుండే సాంఘిక చట్రం నుంచి బయటికి వెళ్లి కొత్త రకం చట్రం లో ఉండడం..తనకున్న కుటుంబ లేదా ఆఫీస్ బాధ్యత లను పూర్తిగా విస్మరించడం, రహస్యమైన ప్రవర్తనను కలిగి ఉండడం,వివరణ ఇచ్చుకోలేని ఆర్థిక సమస్యలకు గురికావడం జరుగుతాయి. మానసికమైన రుగ్మత ప్రవర్తనలు ఆలోచనలు విపరీతమైన ఆ సందర్భమైన మార్పులు, మూర్తిమత్వంలో మార్పులు ఆందోళన కొంగుబాటు లాంటి మార్పులు చికాకు పోవడం చిన్న పనైనా దానిపైన పూర్తి కాన్సన్ట్రేషన్ లేకపోవడం లాంటివి కనిపిస్తాయి.

### డ్రగ్ అడిక్షన్ నిర్మూలనకు కొన్ని మార్గాలు.

ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈ డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపుతున్న వేళ రాష్ట్రంలో డి అడిక్షన్ కేంద్రాలు కూడా చాలా యాక్టివ్ గా పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా డ్రగ్ అడిగితేనే వాళ్లను అడ్డం వినియోగం నుంచి విముక్తి చేయడమే ముఖ్య లక్షంగా పనిచేస్తున్నాయి.

టీజీ నాబ్ సహకారంతో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఈ డ్రగ్ అడిక్షన్ సెంటర్ల ద్వారా,రిహాబిలిటేషన్ సెంటర్ల ద్వారా డ్రగ్ కు అలవాటు పడిన వ్యక్తులకు విముక్తి కల్పించే ప్రయత్నం చేస్తుంది.

ఇప్పటివరకు తెలంగాణలో 26 డి- అడిక్షన్ సెంటర్లను తెలంగాణ ప్రభుత్వమే ప్రత్యక్షంగా నడుపుతుంది మరియు 11 డి- అడిక్షన్,రిహాబిడేషన్ సెంటర్లు కూడా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిషా ముక్త్ భారత్ అభియాన్ పథకం కింద నడుస్తున్నాయి.

ఈ పథకాల కింద తెలంగాణ ప్రభుత్వం దాదాపుగా వందల మందికి కౌన్సి లింగ్ ద్వారా డి-అడిక్షన్ కేంద్రాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా టీజీ నాబ్ (టీ జి ఎన్ ఏ బి) సహకారంతో వందల మందికి డ్రగ్ అడిక్షన్ నుంచి విముక్తి కల్పించారు .

డ్రగ్ అడిక్షన్ నిర్మూలన కోసం సహాయం జరిగేందుకు తెలంగాణ ప్రభుత్వం 1908 నెంబర్ కూడా ఏర్పాటు చేశారు.

ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టీ జీ నాబ్) ను ఈగల్ గా (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్ఫోర్స్మెంట్ )పేరు మార్చారు. దీని ద్వారా కూడా డ్రగ్స్ సరఫరా పై దక్షిణ వినియోగంపై డేగలాగా దృష్టి పెట్టి కట్టడి చేయాలని ఆదేశించారు.

ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాలయాల్లో యాంటీ డ్రగ్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడానికి అన్ని స్థాయిల విద్యాలయాల్లో విద్యార్థిని విద్యార్థుల చేత యాంటీ డ్రగ్ ప్రతిజ్ఞ కూడా చేయించారు. మంచి విద్య,అవగాహన పెంపొందించడం.

ఎయిడ్స్ వచ్చినప్పుడు కూడా ప్రజల్లో అవగాహన వల్ల పూర్తిగా దాని యొక్క ప్రభావం తగ్గించగలిగాం అలాగే డ్రగ్స్ దుర్వినియోగం పైన కూడా విద్యార్థులకు,యువతకు అవగాహన కల్పిస్తే దాని గురించి పూర్తి సమాచారం,సమస్యల గురించి దాని దారుణమైన ప్రభావాలకు గురికాకుండా విద్యార్థులు,యువత దూరంగా ఉండే అవకాశం ఉంటుంది.

కుటుంబంతో ఎక్కువ అనుబంధం పెంపొందించుకోవాలి. ఇలాంటి అలవాటుకు దూరంగా ఉండాలంటే యువత విద్యార్థులు తమ తమ కుటుంబాలతో దూరమైన బంధాన్ని పెంపొందించుకోవాలి. ఈ విషయమైనా కుటుంబంతో పంచుకుని అలవాటు చేసుకోవాలి దానివల్ల కుటుంబం ఇచ్చిన అవుతుందని, సమాజంగా గౌరవం పోతుందని ఒక భయం వల్ల కూడా వ్యక్తులు డ్రగ్స్ కు దూరంగా ఉండే ప్రయత్నం చేస్తారు. సామాజిక వనరులను వాడుకోవడం,ఇటీవల ప్రభుత్వాలు సామాజికంగా అనేక చర్యలు చేపడుతున్నారు అలాంటి డిపార్ట్మెంట్ లతో సంబంధం ఏర్పరచుకున్న డ్రగ్స్ వాడకం పైన అవగాహన ఏర్పడి డ్రగ్స్ కు దూరంగా ఉండే అవకాశం కూడా ఉంటుంది. ఒకవేళ ఇప్పటికే ఉంటే ఇలాంటి సామాజిక సహాయం చేసే డిపార్ట్మెంట్లను కలిస్తే తప్పకుండా మేలు జరుగుతుంది.

ఎయిడ్స్ మహమ్మా రి లాగా,పల్స్ పోలియో లాగా ప్రజలకు పూర్తి అవగాహనతోనే ఈ డ్రగ్స్ కు దూరంగా ఉండే లనే ఆలోచన కలిగించవచ్చు అలాగే దీనివల్ల దుష్ఫలితాలను ఒకవేళ అలవాటును వ్యక్తులకు ట్రీట్మెంట్ దొరికే ప్రదేశాలు పైన అవగాహన కలిగిస్తే దాన్ని వాడుకుని సౌలభ్యం చాలా ఈజీగా పొందగలిగితే రాబోయే సమాజానికి ఆరోగ్యవంతమైన శక్తివంతమైన యువతను అందించవచ్చు అలాగే ఒక సురక్షితమైనటువంటి సమాజాన్ని నిర్మించవచ్చు. నిర్మూలనని ఒక్కరి బాధ్యతనే కాదు. సమాజంలో దీన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని మంచి మార్గంలో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్పుడే మనం కోరుకున్న మంచి ఉ న్న త మై న , ఆ రో గ్య వం త మై న , శక్తివంతమైన,సమాజం,దేశం ఆవిష్కరించబడుతుంది అన్నారు.



డాక్టర్ సమ రవీందర్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

---

# తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం తీర్మానాలు..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
మన ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం బుధవారం హైదరాబాద్ లోని త్యాగరాయగానసభలో జరిగింది. దీనికి సంఘం సీనియర్ ఉపాధ్యక్షులు, స్టేట్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ పి రాంచందర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఆఫీసు బేరర్లు, కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఇటీవల మృతి చెందిన జర్నలిస్టులకు సంతాపం ప్రకటించిన అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య గత కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. సభ్యత్వం,ప్రస్తుతం సంఘం పరిణామాలు, పరిస్థితులు,సంఘం ఆర్థిక లావాదేవీలు, గత మహాసభలకు సంబంధించిన ఖర్చుల వివరాలు తెలియజేశారు. భారీ వర్షాలు, ఇబ్బందులు ఎదురైనా దాదాపు 33 మంది కార్యవర్గ సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. కొందరు ముందస్తు అనుమతి తీసుకున్నారు. మిగతా వారు అనుమతి తీసుకోలేదు. సమావేశానికి వచ్చిన వారిలో రాష్ట్ర ఆఫీస్ బేరర్లు సలీమ, వెంకటేష్,ఈ చంద్రశేఖర్,గుడిగ రఘు,జగదీష్, రాజశేఖర్,కృష్ణ, దయాసాగర్,బిక్షపతి, కొప్పు నిరంజన్, కార్యవర్గ సభ్యులు మణిమాల,నాగవాణి, విజయ,మేకల కృష్ణ, రామకృష్ణ నాయని శ్రీనివాసరావు,ఎం. రమేష్,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతినిధులు కార్యదర్శి ప్రధాన కార్యదర్శి నివేదికపై మాట్లాడారు. సమన్వయంతో పనిచేయాలనీ, సంఘం వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యహరించాలని సూచించారు. ఈమేరకు రాష్ట్ర కార్యవర్గ సమావేశం అందరి ఆమోదంతో పలు తీర్మానాలు చేసింది.

### తీర్మానాలు:

1. సంఘంలో సమన్వయం కోసం ఏర్పాటు చేసుకున్న స్టేట్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీకి బాధ్యతలతో కూడిన అధికారాలను అప్పగిస్తూ తీర్మానించింది.

2. ఆరు జిల్లాల సమస్యను పరిష్కరించే బాధ్యత కోఆర్డినేషన్ కమిటీకి అప్పగిస్తూ తీర్మానించింది. జాబితాలను తెప్పించుకుని పరిశీలించి కమిటీలను కలపడం,లేదా రద్దు చేసే అధికారం కోఆర్డినేషన్ కమిటీదే. అలాగే వచ్చే మహాసభల వరకు సమన్వయం చేయాలని కోఆర్డినేషన్ కమిటీకి సూచిస్తూ తీర్మానం.



3. కోఆర్డినేషన్ కమిటీ అనుమతి మేరకే జిల్లాల్లో కార్యక్రమాలు, సభలు,సమావేశాలు నిర్వహించాలి.

4. ఫెడరేషన్ విస్తృత స్థాయి సమావేశం సెప్టెంబరు 13న
నిర్వహించాలని తీర్మానం.

5. ఫెడరేషన్ బైలాకు,రాష్ట్ర కమిటీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఎవరూ వ్యవహరించినా, పత్రికా ప్రకటనలు ఇచ్చినా, కార్యకలాపాలు చేసినా క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కార్యవర్గం కోఆర్ధిరేషన్ కమిటీకి అధికారమిస్తూ తీర్మానం.

6. నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరు వ్యవహరించినా వారికి షోకాజ్ నోటీసులిచ్చి వివరణ కోరాలి. వివరణను బట్టి చర్యలు తీసుకొనే అధికారం కో ఆర్డినేషన్ కమిటీకి అప్పగిస్తూ తీర్మానం.

7. ఫెడరేషన్ అధ్యక్షుడి వ్యవహారశైలిని రాష్ట్ర కమిటీ సమావేశం ఏకగ్రీవంగా తప్పుపట్టింది. త్వరలో జరిగే కోఆర్డినేషన్ కమిటీలో అధ్యక్షులు సోమయ్య నుంచి వివరణ తీసుకోవాలని తీర్మానం.

ఫెడరేషన రాష్ట్ర ఉపాధ్యక్షులు బట్టిపాటి రాజశేఖర్ కార్యవర్గ సమావేశం తీర్మానాలను చదవి వినిపించారు. అనంతరం సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానాలను ఆమోదించారు. ఈమేరకు తీర్మానాలు అమలయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని స్టేట్ లెవెల్ కో ఆర్డినేషన్ కన్వీనర్ పి రాంచందర్ కు రాష్ట్ర కార్యవర్గం సూచించింది. ఇందుకు ఆయన అంగీకరించారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ సంఘం వర్కింగ్ జర్నలిస్టుల కోసం పనిచేస్తుందన్నారు. సంఘం తీర్మానాలకు భిన్నంగా ఎవరు వ్యవహరించినా కోఆర్డినేషన్ కమిటీ చర్చించి చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

# టాపార్డర్ వైఫల్యం వల్లే వెస్టిండీస్ చేతిలో ఘోర పరాజయం

## పాకిస్థాన్ వన్డే కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్

టాపార్డర్ వైఫల్యం వల్లే వెస్టిండీస్ చేతిలో ఘోర పరాజయం ఎదుర్కొన్నామని పాకిస్థాన్ వన్డే కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్ అన్నాడు. ఆరంభంలోనే మూడు వికెట్లు కోల్పోవడం తమ విజయవకాశాలను దెబ్బతీసిందని చెప్పాడు. వెస్టిండీస్ బ్యాటర్ షై హోప్ పవర్ హిట్టింగ్ తమను కోలుకోలేకుండా చేసిందన్నాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా మంగళవారం జరిగిన ఆఖరి మ్యాచ్‌లో వెస్టిండీస్ 202 పరుగుల భారీ తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో 34 ఏళ్ల తర్వాత పాకిస్థాన్‌పై మూడు వన్డేల సిరీస్‌ను వెస్టిండీస్ 2-1తో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లకు 294 పరుగులు చేసింది. షైహోప్(94 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్స్‌లతో 120) సెంచరీతో రాణించాడు. పాకిస్థాన్ బౌలర్లలో నసీమ్ షా(2/72), అబ్రర్ అహ్మద్(2/34) రెండేసి వికెట్లు తీయగా.. సయీమ్ ఆయుబ్, మహమ్మద్ నవాజ్ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం పాకిస్థాన్ 29.2 ఓవర్లలో 92 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. సల్మాన్ అఘా(30), మహమ్మద్ నవాజ్(23 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. పాకిస్థాన్ జట్టులో మొత్తం ఐదుగురు బ్యాటర్లు.. సయీమ్ ఆయుబ్(0), అబ్దుల్లా షఫీక్(0), మహమ్మద్ రిజ్వాన్(0), హసన్ అలీ(0), అబ్రర్ అహ్మద్(0) డకట్‌గా వెనుదిరిగారు. బాబర్ ఆజామ్(9)కూడా నిరాశపర్చాడు. వెస్టిండీస్ బౌలర్లలో జైడెన్ సీల్స్(6/18) ఆరు వికెట్లతో పాక్ పతనాన్ని శాసించాడు. గుడకేష్ మోతీ(2/37) రెండు వికెట్లు తీయగా.. రోస్టన్ ఛేజ్ ఓ వికెట్ పడగొట్టాడు. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన బాబర్ ఆజామ్.. బ్యాటింగ్ వైఫల్యం కొంపముంచిందన్నాడు. 'ఈ పిచ్‌పై వరుసగా ఇది మూడో మ్యాచ్. ఈ విషయం మాకు తెలుసు. ఈ మ్యాచ్‌లో మేం 40 ఓవర్ల పాటు బాగా ఆడాం. వెస్టిండీస్‌ను 220 పరుగులకు కట్టడి చేయగలమని భావించాం. మా బ్యాటింగ్ మెరుగ్గా ఉండి ఉంటే ఫలితం మరోలా ఉండేది. ఈ గెలుపు క్రెడిట్ షై హోప్‌దే. మా వ్యూహాలను సరిగ్గానే అమలు చేశాం. కొన్ని ఎడ్జ్‌లు మాకు కలిసి రాలేదు. కానీ షై హోప్ పవర్ హిట్టింగ్ మాత్రం అసాధారణం. మాకు ఐదుగురు బౌలర్లు లేరని మీరు విమర్శించవచ్చు. కానీ, సైమ్, సల్మాన్ బౌలింగ్ చేయగలరు. అబ్రార్‌తో ఆలస్యంగా బౌలింగ్ చేయించాలనుకున్నాను. కానీ వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటింగ్ వల్ల అతనితో బౌలింగ్ వేయించడం కుదురలేదు. సీల్స్ మమ్మల్ని కట్టడి చేశాడు. ఈ మ్యాచే కాదు ఈ సిరీస్ ఆసాంతం రాణించాడు. ఆరంభంలోనే మూడు కీలకమైన వికెట్లు కోల్పోయాం. అదే మా పతనాన్ని శాసించింది.'అని రిజ్వాన్ చెప్పుకొచ్చాడు.



# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత్ సత్తా...

## • టాప్ 2లోకి రోహిత్ శర్మ

టీమ్ఇండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ తాజా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో సత్తా చాటాడు. ఒక స్థానం మెరుగుపర్చుకొని రెండో ప్లేస్ దక్కించుకున్నాడు. ప్రస్తుతం హిట్‌మ్యాన్ 756 రేటింగ్స్‌తో రెండో స్థానంలో కొనసాగడం విశేషం. యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ తన అగ్రస్థానం పదిలం చేసుకున్నాడు. 784 రేటింగ్ పాయింట్స్‌తో గిల్ టాప్‌లో ఉండగా, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 736 రేటింగ్స్‌తో నాలుగో ప్లేస్‌లో ఉన్నాడు. ఇలా టాప్ 2 ర్యాంకులు మనోళ్లవే కాగా, టాప్ 5లో ముగ్గురు టీమ్ఇండియా బ్యాటర్లు ఉండడం విశేషం.అయితే 2025 ఐపీఎల్ తర్వాత రోహిత్ ఇప్పటిదాకా బరిలోకి దిగలేదు. రోహిత్ ఆఖరి మ్యాచ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడాడు. అప్పట్నుంచి మళ్లీ టీమ్ఇండియా వన్డేలు ఆడలేదు. అయినప్పటికీ హిట్ మ్యాన్ ఒక స్థానం మెరుగుపర్చుకోవడం విశేషం. ఇప్పటిదాకా ఆ స్థానంలో ఉన్న పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజమ్ రీసెంట్‌గా వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌లో ఫెయిల్ అయ్యాడు. మూడు మ్యాచ్‌ల్లో కేవలం 56 పరుగులే చేశాడు. దీంతో బాబర్ 751 రేటింగ్స్‌తో మూడో స్థానానికి పడిపోయాడు.




# పాకిస్థాన్‌ను చిత్తు చేసిన విండీస్

## 2-1తో మూడు వన్డేల సిరీస్ విండీస్ వశం



వెస్టిండీస్ క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. తాజాగా పాకిస్థాన్‌తో జరిగిన మూడో వన్డేలో 202 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ జట్టు నిర్ణీత 50 ఓవర్లకు 294/6 పరుగులు చేసింది. అనంతరం ఛేదనలో పాకిస్థాన్ తేలిపోయింది. 29.2 ఓవర్లలో 92 పరుగులకే ఆలౌటైంది. ఈ విజయంతో విండీస్ 2-1తో మూడు వన్డేల సిరీస్‌ను దక్కించుకుంది.సొంతగడ్డపై జరిగిన ఈ సిరీస్‌లో విండీస్ సత్తా చాటింది. సిరీస్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో ఓడినప్పటికీ, తర్వాత రెండు వన్డేల్లో పుంజుకొని అద్భుత విజయాలు నమోదు చేసింది. దీంతో 34 ఏళ్ల తర్వాత తొలిసారి పాకిస్థాన్‌పై వెస్టిండీస్ వన్డే సిరీస్ నెగ్గింది. దీంతో విండీస్ ఫ్యాన్స్ ఆనందంలో మునిగిపోయారు. కాగా, వెస్టిండీస్ చివరిసారిగా 1991లో జరిగిన వన్డే సిరీస్‌లో పాకిస్థాన్‌ను ఓడించింది.కాగా, ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ కెప్టెన్ షాయ్ హోప్ సూపర్ సెంచరీతో అదరగొట్టాడు. 94 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్సర్లతో 120 పరుగులు చేశాడు. ఎడాపెడా బౌండరీలతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. దీంతో వెస్టిండీస్ మంచి స్కోర్ 294-6 చేసింది. అనంతరం 295 పరుగుల ఛేదనలో దిగిన పాకిస్థాన్‌ను విండీస్ బౌలర్లు ఆటాడేసుకున్నారు. ఏకంగా ఐదుగురు బౌలర్లు డకౌట్ అయ్యారు. ఇందులో కెప్టెన్ రిజ్వాన్ (0) సున్నాకే ఔట్ అవ్వగా, బాబర్ ఆజమ్ (9) స్వల్ప స్కోరుకే పెవిలియన్ చేరాడు. ఈ మ్యాచ్‌లో పాక్ 92 పరుగులకే ఆలౌట్ అవ్వడంపై సోషల్ మీడియాలో ఆజట్టుపై ట్రోల్స్ వస్తున్నాయి. వెస్టిండీస్ జట్టులో హోప్ ఒక్కడే 120 రన్స్ చేయగా, పాక్ జట్టు మొత్తం కలిసి 92 పరుగులే చేసిందని పాక్‌ను నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. ఈ లెక్కన హోప్ ఒక్కడే పాక్‌పై 28 రన్స్‌తో నెగ్గాడంటూ కామెంట్లు చేస్తున్నారు.విండీస్ బౌలర్ జెయిడెన్ సీల్స్ ఈ మ్యాచ్‌లో ఆదరగొట్టాడు. ఈ ఒక్కడే 6 వికెట్లు నేలకూల్చి పాక్ పతనాన్ని శాసించాడు. టాప్ 4 వికెట్లు సీల్స్‌కే పడ్డాయి. ఓపెనర్లు సైమ్ ఆయూబ్ (0), అబ్దుల్లా (0) ఇద్దర్నీ సీల్స్ డకౌట్‌గా పెవిలియన్ పంపాడు. ఆనంతరం రిజ్వాన్, బాబర్ ను కూడా ఔట్ చేసి విండీస్‌కు బ్రేక్ ఇచ్చాడు. చివర్లో నసీమ్ షా, హసన్ అలీ వికెట్లు కూడా కూల్చాడు. ఇలా సీమ్స్ ఆరు వికెట్లతో సత్తా చాటగా, గుడాకెశ్ 2, రోస్టన్ చేజ్ 1 వికెట్ దక్కించున్నారు.పాక్ జట్టులోని ఇద్దరు అనుభవజ్ఞులైన బ్యాటర్లు బాబర్ ఆజామ్, మహ్మద్ రిజ్వాన్ ఫెయిల్ అయ్యారు. రిజ్వాన్ డకౌట్ కాగా, బాబర్ 23 బంతుల్లో 9 పరుగులకే పెవిలియన్ చేరాడు. దీంతో ఈ ఇద్దరిపై సోషల్ మీడియాలో ట్రోల్స్ ఎక్కువయ్యాయి. మూడో వన్డేలో మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 50 ఓవర్లలో 6 వికెట్లకు 294 పరుగులు చేసింది. సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్‌లో వెస్టిండీస్ ఇంత పెద్ద స్కోరును చేరుకోవడంలో కెప్టెన్ షాయ్ హోప్ కీలక పాత్ర పోషించాడు. అతను బ్యాటింగ్‌తో తన జట్టును ముందుండి నడిపించాడు. షాయ్ హోప్ సెంచరీ చేశాడు. ఇది వన్డే క్రికెట్‌లో అతనికి 18వది, పాకిస్తాన్‌పై అతని రెండవ సెంచరీ. షాయ్ హోప్ కేవలం 94 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్సర్లతో అజేయంగా 120 పరుగులు చేశాడు. కెప్టెన్ హోప్ విధ్వంసక బ్యాటింగ్ కారణంగా, మొదటి 42 ఓవర్లలో 6 వికెట్లకు 185 పరుగులు చేసిన వెస్టిండీస్ జట్టు చివరి 8 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 109 పరుగులు జోడించింది. సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్‌లో పాకిస్థాన్‌కు 295 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. నేటి క్రికెట్ యుగంలో ఈ లక్ష్యం అసాధ్యం కాదు. కానీ, వెస్టిండీస్‌పై దానిని ఛేదించడంలో పాకిస్తాన్ చాలా కష్టపడింది, మొత్తం జట్టు కలిసి 100 పరుగులు కూడా చేయలేకపోయింది, ఆ లక్ష్యాన్ని చేరుకోవడం గురించి చెప్పనక్కర్లేదు. మూడవ వన్డేలో, పాకిస్తాన్ జట్టు 92 పరుగులకే ఆలౌట్ అయింది. ఫలితంగా, వెస్టిండీస్ ఈ మ్యాచ్‌లో 202 పరుగుల తేడాతో గెలిచింది. ఇది పరుగుల పరంగా పాకిస్తాన్‌పై అతిపెద్ద ఓటమిగా నిలిచింది. ఈ సందర్భంలో, 2015లో క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన వన్డేలో 150 పరుగుల తేడాతో ఓడిపోయిన రికార్డును అది బద్దలు కొట్టింది.వన్డే క్రికెట్‌లో వెస్టిండీస్ 200ం పరుగులు సాధించి విజయం నమోదు చేయడం ఇది నాల్గవసారి. కెప్టెన్ షాయ్ హోప్ బ్యాటింగ్‌తో పాకిస్తాన్‌ను దెబ్బతీయడంలో కీలక పాత్ర పోషించగా, జేడెన్ సీల్స్ బంతితో విధ్వంసం సృష్టించాడు. అతను ఒంటి చేత్తో పాకిస్తాన్ జట్టులో సగం మందిని పెవిలియన్ చేరాడు. అతను 7.2 ఓవర్లలో 18 పరుగులకు 6 వికెట్లు పడగొట్టాడు. ఇది అతని కెరీర్‌లో అత్యుత్తమ ప్రదర్శనగా నిలిచింది. పాకిస్తాన్‌తో జరిగిన మూడో వన్డేను వెస్టిండీస్ గెలవడమే కాకుండా, సిరీస్‌ను కూడా గెలుచుకుంది. ఈ విధంగా, వెస్టిండీస్‌పై వన్డే సిరీస్‌ను కోల్పోకుండా 34 ఏళ్లుగా పాకిస్తాన్ నెలకొల్పిన రికార్డును మహ్మద్ రిజ్వాన్ కెప్టెన్సీలో బద్దలు కొట్టింది. 1991 తర్వాత పాకిస్తాన్‌పై వెస్టిండీస్ తన తొలి వన్డే సిరీస్‌ను గెలుచుకుంది. ఈ శతాబ్దంలో అంటే 2000 తర్వాత ఏ ఫార్మాట్‌లోనైనా పాకిస్తాన్‌పై వెస్టిండీస్ సాధించిన తొలి సిరీస్ విజయం కూడా ఇదే కావడం గమనార్హం.

# మాజీ క్రికెటర్ రైనాకు ఈడీ సమన్లు

## • ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ స్కామ్‌లో ఆరోపణలు




టీమిండియా మాజీ క్రికెటర్ సురేశ్ రైనాకు షాక్ తగిలింది. బెట్టింగ్ ప్రమోషన్లకు సంబంధించి ఈడీ నుంచి అతనికి సమన్లు అందాయి. బుధవారం ఆఫీస్ కు హాజరు కావాలని అందులో పేర్కొన్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా కోట్లాది మంది నుంచి వేల కోట్ల రూపాయలను దోచుకుని, మనీ లాండరింగ్ కు పాల్పడినట్లుగా ఈ బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై ఆరోపణలు ఉన్నాయి. నిజానికి భారత ప్రభుత్వం ఈ బెట్టింగ్ యాప్ లను ఎప్పటి నుంచో నిషేధించింది. అయితే పలు మార్గాల ద్వారా ఈ యాప్ లు వినియోగ దారులకు అందుబాటులో ఉన్నాయి. ఇక ఈ బెట్టింగ్ యాప్ లకు ప్రమోషన్ కల్పించిన విషయమై ఇప్పటికే రానా దగ్గుబాటికి తాజాగా ప్రశ్నించారు. అంతకుముందు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవర కొండ, లక్ష్మీ మంచు తదితరులకు సమన్లు పంపినట్లు తెలుస్తోంది. సరోగేట్ యాడ్ల ద్వారా ఈ బెట్టింగ్ యాప్ లను ప్రచారం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బెట్టింగ్ దందా దేశవ్యాప్తంగా వేళ్లూనూకోవడం పలువురిని విస్మయానికి గురి చేస్తోంది. ఈ ఏడాది తొలి మూడు నెలలలోనే ఆన్ లైన్ బెట్టింగ్ వెబ్ సైట్లలో 1.6 బిలియన్ విసిట్లు నమోదు కావడం విశేషం. ఇండియాలో ఆన్ లైన్ బెట్టింగ్ మార్కెట్ విలువ వంద మిలియన్ డాలర్లకు పైబడి ఉంటుందని ఈడీ అధికారులు భావిస్తున్నారు. ఇక ప్రతి ఏటా పన్నుల ఎగవేసి, 27వేల కోట్లకుపైగా మనీ లాండరింగ్ కు పాల్పడినట్లు పేర్కొంటున్నారు. బెట్టింగ్ యాప్ దందాపై మంగళవారం దేశంలోని 15 చోట్ల ఏకకాలంలో దాడులు జరిగాయి. ముంబై, ఢిల్లీ, హైదరాబాద్, జైపూర్, మధురై, సూరత్ తదితర ప్రదేశాల్లో ఈ దాడులు జరిగాయి. పరి మ్యాచ్ అనే బెట్టింగ్ యాప్ దందాకు సంబంధించి ఈ దాడులు జరిగినట్లు తెలుస్తోంది. ప్రివేన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద ఈ విచారణ చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ బెట్టింగ్ దందాలో కోట్లాది మంది భారతీయులు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు పరోక్షంగా 22 కోట్ల మందికిపైగా ఈ బెట్టింగ్ రాకెట్ ప్రభావానికి గురయ్యారని, 11 కోట్ల మంది రెగ్యులర్ గా బెట్టింగ్ యాప్ లో విసిట్స్ చేస్తున్నట్లు పలు విధాలుగా సేకరించిన సర్వేల్లో నమోదైనట్లు సమాచారం. ఏదేమైనప్పటికీ, బెట్టింగ్ దందా వల్ల ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ప్రజలకు చైతన్య పరిచేందుకు సోషల్ మీడియాలో వివిధ రకాల క్యాంపెయిన్ల కూడా నడుస్తున్నాయి. ఇక బెట్టింగ్ దందా ద్వారా సంపాదించిన సొమ్మును హవాలా మార్గంలో విదేశాలకు వెళుతున్నట్లు తెలుస్తోంది. కొన్నిచోట్ల వివిద అకౌంట్లకు తరలించి, నగదు రూపంలో ఉప సంహరణ జరుగుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

# బుచ్చి బాబు టోర్నమెంట్‌కు కెప్టెన్‌గా ఆయుష్ మాత్రే




ఇంగ్లాండ్‌లో టీమిండియాను అద్భుతమైన విజయానికి నడిపించిన అండర్-19 జట్టు కెప్టెన్ ఆయుష్ మాత్రేకు మరో కీలక బాధ్యత అప్పగించారు. కొత్త జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. ఈ జట్టులో చాలా మంది స్టార్ ఆటగాళ్లు ఉన్నారు. భారత జట్టు తరపున టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన సర్ఫరాజ్ ఖాన్ కూడా ఈ జట్టులో చోటు సంపాదించాడు. ఆయుష్ మాత్రే కెప్టెన్సీలో ఇంగ్లాండ్‌లో జట్టు చాలా బాగా రాణించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఈ 18 ఏళ్ల ఆటగాడిని ఆస్ట్రేలియా పర్యటనకు కూడా కెప్టెన్‌గా నియమించారు. ఇప్పుడు ఆయుష్‌కు మరో జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. వచ్చే నెలలో ప్రారంభమయ్యే బుచ్చిబాబు టోర్నమెంట్‌లో అండర్-19 జట్టు కెప్టెన్, ఓపెనర్ ఆయుష్ మాత్రే ముంబై జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. భారత జట్టు మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ సర్ఫరాజ్ ఖాన్ కూడా ఈ 17 మంది సభ్యుల ముంబై జట్టులో చోటు దక్కించుకున్నాడు. దీంతో పాటు, అతని సోదరుడు ముషీర్ ఖాన్ కూడా జట్టులో చోటు సంపాదించాడు. ముంబై తరపున 8 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన సువేద్ పార్కర్‌ను జట్టుకు వైస్ కెప్టెన్‌గా నియమించారు. బుచ్చి బాబు టోర్నమెంట్ ఆగస్టు 18 నుంచి సెప్టెంబర్ 9 వరకు చెన్నైలో జరుగుతుంది. ఆగస్టు 18న తమిళనాడు డిస్ట్రిక్ట్స్ ఎలెవన్‌తో ఆడటం ద్వారా ముంబై తన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది.

# కామన్వెల్త్ క్రీడలకు బిడ్- భారత ఒలింపిక్ సంఘం ఆమోదం




ఒలింపిక్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న, ఎక్కువ దేశాలు బరిలో నిలిచే కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధమవుతోంది. 2030 క్రీడలను గుజరాత్‌లో నిర్వహించేందుకు బిడ్ దాఖలు ఇప్పటికే వార్తలు వచ్చాయి. 2030 కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడానికి భారత ఒలింపిక్ సంఘం బిడ్‌కు ఆమోదం తెలిపింది. ఆగస్టు 31 గడువుకు ముందే ప్రతిపాదనలను సమర్పించాలని ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో నిర్ణయించింది. కామన్వెల్త్ క్రీడలకు 2010లో తొలిసారి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. మరోసారి నిర్వహించాలనే ఆలోచనలో ఉన్న కేంద్ర ప్రభుత్వం, 2030లో జరిగే పోటీల కోసం ముమ్మర కసరత్తు చేస్తోంది. 2036 ఒలింపిక్ క్రీడల నిర్వహణకు ఆసక్తి కనబరుస్తున్న కేంద్రం, వాటిని కూడా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోనే నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించింది. అంతకుముందే కామన్‌వెల్త్ క్రీడల సమర్థ నిర్వహణ ద్వారా దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పాలని యత్నిస్తోందని నిపుణులు అంటున్నారు.

# నానితో శేఖర్ కమ్ముల మూవీ?





టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతున్న విషయం తెలిసిందే. ఆయన తెరకెక్కించిన ప్రతి చిత్రం కూడా బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లే రాబట్టింది. ఇటీ-వల కుబేర అనే చిత్రంతో పలకరించాడు. ఈ మూవీ కూడా మంచి విజయం సాధించింది. ఇక ఇప్పుడు నానితో ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. నేచురల్ స్టార్ నాని తన కెరీర్‌ను వైవిధ్యంగా మలుస్తున్నాడు. ప్రేమకథలతో, కుటుంబ డ్రామాలతో ప్రేక్షకుల మనసు దోచిన నాని, ఇటీవల 'హిట్ 3'లాంటి డార్క్ యాక్షన్ థ్రిల్లర్‌తో వైవిధ్యాన్ని చూపించాడు. ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ తర్వాత శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఓ మూవీ చేయనున్నాడనే వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. ఇటీవలే 'కుబేర' మూవీతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన శేఖర్ కమ్ముల, నానితో కలిసి ఎలాంటి కథను సినిమాగా తీయబోతున్నారా అనే ఆసక్తి పెరుగుతోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇది తొలి సినిమా కావడం, ఇద్దరికీ భిన్నమైన ఫాలోయింగ్ ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అప్పుడే హైప్ క్రియేట్ అయింది. ఈ మూవీలో హీరోయిన్‌గా సాయిపల్లవి పేరు వినిపిస్తుంది. ఇది నిజమైతే, ఇది నాని - సాయిపల్లవి జోడీకి మూడో సినిమా అవుతుంది. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన 'ఎంసీఏ' (2017), 'శ్యామ్ సింగరాయ్' (2021) మంచి విజయం సాధించాయి. ప్రేక్షకుల నుంచి హిట్ పెయిర్‌గా గుర్తింపు కూడా పొందారు. శేఖర్ కమ్ములకు సాయిపల్లవి ఫేవరెట్ హీరోయిన్. ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'ఫిదా' ఆమెకు స్టార్‌డమ్ తీసుకొచ్చింది. ఆ తర్వాత 'లవ్‌స్టోరీ' కూడా మంచి స్పందన తెచ్చుకుంది. తెలంగాణ యాసలో సాయిపల్లవి చెప్పిన డైలాగులు ఇప్పటికీ ప్రేక్షకులను ఆకట్టు-కుంటు-న్నాయి. ఇప్పుడు అదే దర్శకుడు, అదే హీరోయిన్, కొత్తగా నానితో జత కట్టడం విశేషం.

# పీపుల్ మీడియాపై ముంబై సంస్థ కేసు

## రాజసాబ్ విడుదలపై ప్రభావం



**టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థపై కేసు న**మోదయింది. తమను మోసం చేసారని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ముంబైకి చెందిన ఐవివై ఎంటర్‌టెన్‌మెంట్స్ కేసు పెట్టింది. వివరాలలోకెళితే పీపుల్స్ మీడియా సంస్థ నిర్మాణంలో రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా రాజాసాబ్ అనే సినిమాను నిర్మిస్తోంది. అత్యంత భారీ బడ్జెట్ పై చాలా కాలంగా ఈ సినిమాను నిర్మిస్తోంది పీపుల్స్ మీడియా. అయితే వందల కోట్ల బడ్జెట్ తో పీపుల్స్ మీడియా నిర్మిస్తున్న ఈ సినిమాకు ముంబై కు చెందిన ఈ సంస్థ ఆర్థిక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. సినిమా షూటింగ్ కు అయ్యే ఖర్చు తదితర వాటికి ఆర్థిక వనరులు సమకూర్చేలా ఇరు సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి. గ్రాండ్‌గా షూటింగ్ స్టార్ట్ చేసిన పీపుల్ మీడియా మేకర్స్ ఈ సినిమా షూటింగ్ ను అనుకున్న టైమ్ లో ఫినిష్ చేయలేక పోయారు. ఇప్పటికే రాజాసాబ్ అనేకసార్లు రిలీజ్ వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో పీపుల్ మీడియా తమ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, సినిమా షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయజేకుండా, తమకు ఎలాంటి సమాచారం అందించడం లేదని, మేము ఇచ్చిన డబ్బులు ఎలా ఉపయోగించారనే దానిపై వివరణ కూడా వివరన ఇవ్వలేదని చెబుతూ ఢిల్లీ కోర్టులో కేసు నమోదు చేసింది. అలాగే మేము ఇచ్చిన డబ్బులో ప్రస్తుతం రూ. 218 కోట్లు- తిరిగి ఇవ్వాలని ఈ సంస్థ డిమాండ్ చేస్తోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా ఇంకా నాన్-థియేట్రికల్ డీల్‌ను క్లోజ్ కాలేదని, అనుకొని కారణాల వలన రిలీజ్ వాయిదా వేసామని కావాలని తమ పరువుకు భంగం కలిగింస్తున్నారని ఐవివై సంస్థపై కోర్టును ఆశ్రయించింది పీపుల్స్ మీడియా.




# డబ్బులిచ్చి ట్రోల్ చేయిస్తున్నారు

తెరపై ఎప్పుడూ చలాకీగా, నవ్వుతూ కనిపించే స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తనలో దాచుకున్న తీవ్ర ఆవేదనను బయటపెట్టారు. కొన్నేళ్లుగా తాను ఎదుర్కొంటున్న ఆన్‌లైన్ ద్వేషం, ట్రోలింగ్ గురించి మాట్లాడుతూ ఆమె కన్నీటిపర్యంతమయ్యారు. ఓ నటిగా తన పని తాను చేసుకుంటున్నా, కొందరు తననే ఎందుకు లక్ష్యంగా చేసుకుని ఇంతలా వేధిస్తున్నారని ప్రశ్నిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. తన ఎదుగుదలను అడ్డుకోవాలనుకుంటున్నారని... డబ్బులిచ్చి మరీ ట్రోల్ చేయిస్తున్నారని మండిపడ్డారు.ఇటీవల నిఖిల్ తనేజా హోస్ట్ చేసిన 'వి ఆర్ యువా' ప్లాట్‌ఫామ్‌లోని ఓ కార్యక్రమంలో రష్మిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "గత కొన్ని సంవత్సరాలుగా నాపై తీవ్రమైన ద్వేషం ప్రదర్శిస్తున్నారు. ప్రతీరోజూ నిద్రలేవగానే నన్ను ద్వేషిస్తూ వచ్చే నెగటివ్ కామెంట్లే కనిపిస్తాయి. అందరికీ నేనే పంచ్ బ్యాగ్‌లా కనిపిస్తున్నానా? ఈ నొప్పిని నేను భరించలేకపోతున్నాను" అంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు.తన మార్ఫింగ్ డీప్‌ఫేక్ వీడియో ఘటనను గుర్తుచేసుకుంటూ రష్మిక తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "ఆ డీప్‌ఫేక్ వీడియో వచ్చినప్పుడు నేను చాలా భయపడ్డాను. నాకంటే ఎక్కువగా నా కుటుంబ సభ్యులు, ముఖ్యంగా నా చెల్లెలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. నా కుటుంబంలో ఇలాంటివి చూసే అలవాటు ఎవరికీ లేదు. నావల్ల వాళ్లు భయపడటం నన్ను మరింత బాధించింది" అని తెలిపారు.

"ఒక నటిగా నా పని నేను చేస్తున్నాను. నా నటనతో ప్రేక్షకులను సంతోషపెట్టడానికి ప్రయత్నిస్తున్నాను. అయినా నాపై ఎందుకింత ద్వేషం? నేనేం తప్పు చేశానని నన్ను ఇంతలా టార్గెట్ చేస్తున్నారు?" అని రష్మిక ప్రశ్నించారు. కెరీర్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నప్పటికీ, వ్యక్తిగతంగా ఎదుర్కొంటున్న ఈ వేధింపులు తనను మానసికంగా కుంగదీస్తున్నాయని ఆమె వాపోయారు. ప్రస్తుతం రష్మిక వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆమె ఆవేదనపై పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు మద్దతు తెలుపుతున్నారు.

# జల్సా మరోమారు సెప్టెంబర్ 2న విడుదల



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న ఆయన అభిమానుల కోసం 'జల్సా' సినిమాను మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. ఈ విషయాన్ని గీతా ఆర్ట్స్ సంస్థ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. గతంలో 2022లో కూడా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 'జల్సా' సినిమాను 4కె వెర్షన్‌లో రీ-రిలీజ్ చేశారు. అయితే అప్పుడే ఈ చిత్రం రూ.3 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి రీ-రిలీజ్ సినిమాల్లో కొత్త రికార్డులను సృష్టించింది. అయితే ఈ సినిమాను మళ్లీ చూడటానికి అభిమానులు ఆసక్తి చూపుతుండడంతో సెప్టెంబర్ 2న రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్.

# ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలి



స్నేహ చిత్ర పిక్చర్స్ బ్యానర్‌లో ఆర్.నారాయణ మూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం యూనివర్సిటీ (పేపర్ లీక్). ఈ చిత్రం ఆగస్టు 22న ప్రేక్షకుల ముందుకు వస్తున్న సందర్భంగా ప్రసాద్ ల్యాబ్ లో ప్రత్యేకంగా వీక్షించిన స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మీడియా తో మాట్లాడారు.త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ "నారాయణమూర్తిని అందరం ఎందుకు గౌరవిస్తారు అంటే వారి అభిప్రాయం నచ్చో నచ్చకో ఈ రెండు కాదు. ఆయన చెప్పే తీరు. మీ అభిప్రాయాన్ని మీరు ముందుకు తీసుకెళ్లడంలో మీకున్న నిబద్ధత, మీకున్న నిజాయితీ దాన్ని మాత్రం ఎవ్వరు ప్రశ్నించలేరు. అది మాత్రం నారాయణ మూర్తి సొంతం. నారాయణమూర్తిలా రాజీ పడకుండా బతకడం అందరి వల్ల కాదు. అలా బ్రతకడం అంత తేలిక కాదు. అర్ధరాత్రి స్వాతంత్ర్యం, ఒరేయ్ రిక్షా వంటి చాలా సూపర్ హిట్స్ కొట్టారు నారాయణమూర్తి. ఈ సినిమాలో గద్దర్ పాట నాకు బాగా నచ్చింది. ఆ పాట గద్దర్ రాశారు అని చెప్పిన తరువాత ఇంకా ఆనందం వేసింది. నాకు ఇష్టమైన రచయిత ఆయన. ఆగస్టు 22 న ఈ సినిమాను థియేటర్స్‌లో చూడండి"అని అన్నారు.పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణ మూర్తి మాట్లాడుతూ "సినిమా నచ్చింది అని త్రివిక్రమ్ శ్రీనివాస్ చెప్పారు సంతోషం. విద్యను ప్రైవేట్ మాఫియా కబంధ హస్తాల నుంచి విముక్తి చేసి విద్యను జాతీయం చేయాలి. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయాలి అని చాటి చెప్పేదే ఈ యూనివర్సిటీ పేపర్ లీక్ చిత్రం"అని తెలిపారు.

# ఒటిటిలోకి వచ్చేస్తున్న 'సూపర్‌మ్యాన్'..



సాధారణంగా సూపర్ హీరో చిత్రలకు భలే క్రేజ్ ఉంటుంది. ముఖ్యంగా చిన్నపిల్లలు ఈ చిత్రాలను చూసేందుకు చాలా ఇష్టపడుతుంటారు. అందులోనూ సూపర్‌మ్యాన్ సిరీస్‌లో వచ్చే సినిమాలు వేరే లెవల్‌లో ఉంటాయి. డిసి యూనివర్స్ నుంచి వచ్చే ఈ సూపర్ హీరో సిరీస్‌లలో ఏ సినిమా అయినా వేరే లెవల్‌లో ఉంటాయి. 1948 నుంచి సూపర్‌మ్యాన్ సిరీస్‌లో సినిమాలు వస్తున్నాయి. అప్పటి నుంచి ఈ సినిమాకు బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్నాయి. తాజాగా ఈ సిరీస్ నుంచి 'సూపర్‌మ్యాన్' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.జూలై 11వ తేదీన సూపర్‌మ్యాన్ లేటెస్ట్ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. అయితే ఈ సినిమాకు ఊహించినంత స్పందన రాలేదు. ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఫర్వాలేదనిపించింది. అయితే విడుదలైన నెల రోజుల్లోనే ఈ సినిమా ఒటిటిలో సందడి చేయనుంది. ఈ విషయాన్ని సినిమా దర్శకుడు జేమ్స్ గన్ అధికారికంగా ప్రకటించారు. ఈ శుక్రవారం సూపర్‌మ్యాన్ మీ ఇళ్లకు వస్తున్నాడు.. ఈలోపు థియేటర్‌లో అందుబాటులో ఉంటే చూసేయండి అంటూ పేర్కొన్నారు. కాగా, అమెజాన్ ప్రైమ్, యాపిల్ టివి, ఫాండంగో ఒటిటిలో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది.

# బెట్టింగ్ యాప్స్ కేసు..

## ఈడీ విచారణకు హాజరైన నటి మంచు లక్ష్మి




అక్రమ బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్‌కు సంబంధించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో భాగంగా నటి, నిర్మాత మంచు లక్ష్మీ ప్రసన్న బుధవారం హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. ఉదయం సుమారు 10:30 గంటలకు ఆమె బషీర్‌బాగ్‌లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయానికి చేరుకున్నారు.

బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు గాను కుదుర్చుకున్న ఒప్పందాలు, అందుకు ప్రతిఫలంగా అందుకున్న పారితోషికం, ఇతర ఆర్థిక లావాదేవీల గురించి ఈడీ అధికారులు ఆమెను ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి మంచు లక్ష్మి నుంచి అధికారులు వాంగ్మూలాన్ని నమోదు చేసే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ కేసులో ప్రముఖ నటులు ప్రకాశ్ రాజ్ (జులై 30), విజయ్ దేవరకొండ (ఆగస్టు 6), రానా దగ్గుబాటి (ఆగస్టు 11) ఈడీ అధికారుల ఎదుట హాజరై తమ వివరణ ఇచ్చారు. వారిని సైతం అధికారులు సుమారు 4 నుంచి 5 గంటల పాటు విచారించారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నమోదైన ఐదు వేర్వేరు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఈ కేసులో దర్యాప్తు చేస్తోంది. పబ్లిక్ గ్యాంబ్లింగ్ యాక్ట్-1867ను ఉల్లంఘించి, అక్రమ బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించారన్న ఆరోపణలతో సుమారు 29 మంది నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లపై ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద కేసు నమోదు చేసింది.గతంలో విచారణకు హాజరైనప్పుడు, తాము కేవలం చట్టబద్ధంగా అనుమతి పొందిన ఆన్‌లైన్ స్కిల్-బేస్డ్ గేమ్‌లను మాత్రమే ప్రమోట్ చేశామని రానా, విజయ్ దేవరకొండ చెప్పినట్లు తెలిసింది. మరోవైపు, తాను ఒక గేమింగ్ యాప్‌నకు ప్రచారం చేసినప్పటికీ, మనస్సాక్షి అంగీకరించక ఎలాంటి పారితోషికం తీసుకోలేదని ప్రకాశ్ రాజ్ ఈడీకి వివరించారు. ఈ కేసులో మరికొంత మంది సెలబ్రిటీలను కూడా ఈడీ విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613